
సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
www.mudranews.in
హైదరాబాద్
శుక్రవారం, 08.05.2026
www.mudranews.in | @mudranews
సంపుటి:13 సంచిక: 196
పేజీలు: 08 వెల: రూ. 5



# కేటీఆర్‌తోనే కష్టం

## ఎంత చెప్పినా అంతే

- భాషతో దాటిపోతున్న గీత
- సొంత పార్టీలోనే విమర్శలు
- గతంలో కూడా ఇంతే..
- గులాబీ బాస్ కూ అదే కోపం
- మారని తీరు

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
బీఆర్ఎస్ పార్టీ విపక్షంలో ఉన్నా అధికారిక పోకడలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. కీలకంగా కేటీఆర్ వ్యవహారం పార్టీ నేతలకు అంతుచిక్కని విధంగానే మారింది. అటు కేసీఆర్ కూడా ఎన్నిసార్లు హెచ్చరించినా కేటీఆర్ తీరు మారడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఫలితంగా తెలంగాణ రాజకీయాల్లో పదజాలం, విమర్శల స్థాయి రోజురోజుకూ దిగజారుతుండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వరంగల్ రైతు సభ వంటి వేదికలపై వాడుతున్న భాష రాజకీయ వర్గాల్లోనే కాక, సామాన్య ప్రజల్లోనూ విస్మయాన్ని కలిగిస్తోంది.

### బూతుల పర్వం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తవుతున్న తరుణంలో, హామీల అమలులో జాప్యంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని బీఆర్ఎస్ గట్టిగా నమ్ముతోంది. ఈ ప్రజా వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి క్షేత్రస్థాయిలో సభలు పెడుతున్నప్పటికీ, ఆ వేదికలపై సమస్యల కంటే వ్యక్తిగత దూషణలే హైలైట్ అవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ వాడుతున్న అత్యంత అసభ్యకరమైన పదజాలం వల్ల, ఆ సభల వెనుక ఉన్న అసలు ఉద్దేశం పక్క దారి పడుతోంది. మీడియాలో కూడా ఆయన లేవనెత్తిన పాయింట్ల కంటే, ఆయన వాడిన బూతులు మాత్రమే వార్తల్లో నిలుస్తున్నాయి. ఇటీవల ఇలాంటి పరుష పదాలు మరింత ఎక్కువయ్యాయి. అయితే, వీటిని కంట్రోల్ చేసేందుకు పక్కన సీనియర్ నేతలు ఉన్నా.. వారు చెప్పుతున్నా కేటీఆర్ పరిగణలోకి తీసుకోవడం లేదని సొంత పార్టీలోనే ప్రచారం.

### మైలేజీని తగ్గించేస్తున్న వ్యక్తిగత ధూషణలు

సాధారణంగా ప్రభుత్వంపై పోరాటం చేసేటప్పుడు హుందాతనం పాటిస్తేనే తటస్థ ఓటర్ల మద్దతు లభిస్తుంది. కానీ, కేటీఆర్ వాడిన పదజాలం వల్ల బీఆర్ఎస్ కు రావాల్సిన సానుకూల మైలేజీ రాకపోగా, పార్టీ ప్రతిష్ట దెబ్బతింటోందని భావిస్తున్నారు. రేవంత్ రెడ్డిని ఎంత దారుణంగా తిడితే అంత గట్టిగా పోరాడినట్లు అనే భ్రమలో కేటీఆర్ ఉన్నట్లు కనిపిస్తోందని, ఇది దీర్ఘకాలంలో పార్టీకి నష్టదాయకమని రాజకీయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజా సమస్యలపై పోరాడేటప్పుడు వాడాల్సిన గొంతు కంటే, వ్యక్తులను కించపరిచే గొంతు పెద్దదైతే అది ప్రజల్లో ఏహ్యాభావాన్ని కలిగిస్తుంది. కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు కూడా అదే స్థాయిలో విరుచుకుపడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క వంటి వారు కేటీఆర్ సంస్కారాన్ని ప్రశ్నిస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి, విదేశాల్లో చదువుకున్న వ్యక్తి వాడే భాష ఇదేనా అని వారు నిలదీస్తున్నారు. రేవంత్ రెడ్డి కూడా తనదైన శైలిలో ఘాటుగా సమాధానం ఇస్తుండటంతో, తెలంగాణ రాజకీయం ప్రజా సమస్యల చర్చ నుంచి బూతుల యుద్ధంగా మారిపోయింది. మిగతా 02లో

## కేటీఆర్‌పై క్రిమినల్ కేసులు

- రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు
- కాంగ్రెస్ శ్రేణుల కౌంటర్ అటాక్!

03



# బండి వర్సెస్ కౌశిక్

డ్రగ్స్ ఆరోపణలతో మొదలైన మాటల యుద్ధం..

## కరీంనగర్ కదనరంగం

కౌశిక్ రెడ్డి కామెంట్స్‌తో గంగుల క్యాంప్ ఆఫీసుపై బీజేపీ కార్యకర్తల దాడి



**ముద్ర, కరీంనగర్ :**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం ఇప్పుడు ప్రత్యక్ష ఘర్షణలకు దారితీసి రాష్ట్ర రాజకీయాల్లో భారీ కలకలం రేపుతోంది. కేటీఆర్‌పై బండి సంజయ్ చేసిన డ్రగ్స్ ఆరోపణలతో మొదలైన వివాదం.. ఇప్పుడు బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్ రాజకీయ సమరంగా మారిపోయింది. పరస్పర ఆరోపణలు, దాడులు, నిరసనలు, పోలీసుల జోక్యంతో కరీంనగర్ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
ఇటీవల కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటున్నారని.. ఆయన డ్రగ్స్ టెస్టుకు రావాలని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెద్ద దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలకు బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా స్పందించగా.. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బండి సంజయ్‌పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 'డ్రగ్స్ గురించి మాట్లాడే ముందు బండి సంజయ్ తానే ముందుగా టెస్టుకు రావాలి. తంబాకులో డ్రగ్స్ మిగతా 02లో

# దళపతితో గవర్నర్ గేమ్

## ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి నిరాకరణ

- 118 మంది మద్దతుదారుల జాబితా ఇవ్వాలని విజయ్‌కు సూచన
- వీసీకే, పీఎంకే మద్దతుతో బలపరీక్షకు సిద్ధమన్న టీవీకే
- జాప్యం కొనసాగితే సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో టీవీకే అధినేత విజయ్
- గవర్నర్ వైఖరిపై కమల్ హాసన్, ప్రకాశ్ రాజ్ తీవ్ర విమర్శలు



**ముద్ర డెస్క్:**
తమిళనాడు రాజకీయాల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రభుత్వం ఏర్పాటు అంశం రాష్ట్ర రాజకీయాలను వేడెక్కిస్తోంది. టీవీకే అధినేత విజయ్‌కు మరోసారి గవర్నర్ నుంచి నిరాశే ఎదురైంది. ప్రభుత్వం ఏర్పాటుకు తనకు అవకాశం ఇవ్వాలని విజయ్ గురువారం గవ ర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను మరోసా రి కలిశారు. అసెంబ్లీలో తాము బలనిరూపణ చేసుకుంటామని స్పష్టం చేసిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేఖతో పాటు ప్రతిపాదిత మంత్రుల జాబితాను కూడా సమర్పించినట్లు సమాచారం. మిగతా 02లో

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

- ఇందిరమ్మ ఇళ్ల అమలులో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆదర్శంగా నిలవాలి..
- పారదర్శకంగా వ్యవహరించాలి
- నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

03




## రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా

- హైడ్రా కావాలని ప్రజల నుంచి వినతులు వస్తున్నాయి
- కబ్జాలపై హైడ్రాకు ఫిర్యాదులు
- అన్ని ఫిర్యాదులపై విచారించి చర్యలు తీసుకుంటాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

02



## మహిళా సంఘాలకు రుణాల పెంపు

మహిళా స్వయం సహాయక బృందాలతో మంత్రి సీతక్క

- రూ.10 లక్షలకు పెంచుతున్నాం
- రుణ వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుంది
- ఈ ఏడాది వడ్డీల కోసం రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తాం
- మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి నినాదంతో పాలన

03



## నేను కాదు.. మనం

క్షేత్ర స్థాయి ఉద్యోగుల అనుభవాన్ని వినియోగించుకోవాలి



- సింగపూర్ ఉత్తమ విధానాలను ఓ జిల్లాలో అమలు చేద్దాం
- టూరిజం అభివృద్ధి చేసిన జిల్లాకు అత్యధిక ఆదాయం
- 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

04

● ఆపరేషన్ సింధూర్

## ఉగ్రవాదానికి భారత్ గట్టి హెచ్చరిక

ఆపరేషన్ సింధూర్‌కు ఏడాది పూర్తి 02






ఇదీ AI ముద్ర


పొత్తు ధర్మం మేరకు పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు పోటీగా ఉంటూ వివాదాలు రాజేస్తున్న టీడీపీ ఇన్ చార్జి వర్మను టీడీపీ అధినేత సీఎం చంద్రబాబు సస్పెండ్ చేయడం సంచలనమైంది.



సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శుక్రవారం 08.05.2026
www.mudranews.in | @mudranews



### ఉద్యోగులకు అలెర్ట్



దాహం వేసే వరకు ఎదురు చూడకుండా, ప్రతి గంటకు ఒకసారి నీళ్లు తాగాలని గుర్తు చేసేలా ఫోన్‌లో అలారం లేదా రిమైండర్ సెట్ చేసుకోండి. దీనివల్ల పని ఒత్తిడిలో ఉన్నా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం వీలవుతుంది.

# బండి వర్సెస్ కౌశిక్



(మొదటి పేజీతరువాయి)

కలిపి తీసుకోవడం వల్లే ఆయనకు బట్టతల వచ్చింది" అంటూ చేసిన కామెంట్స్ రాజకీయ వర్గాల్లో అగ్గి రా జేశాయి. అంతేకాదు.. గతంలో ఎన్నికల ఖర్చుల కోసం భార్య పుస్తెలు అమ్ముకున్నానని చెప్పుకున్న బండి సంజయ్ ఇప్పుడు వేల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారో చెప్పాలని కూడా కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ వ్యాఖ్యల తర్వాత పరిస్థితి ఒక్కసారిగా అదుపుతప్పింది. కరీంనగర్‌లోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. కౌశిక్ రెడ్డి అక్కడ మీడియా సమావేశం నిర్వహిస్తున్న సమయంలోనే భారీ సంఖ్యలో చేరుకున్న బీజేపీ కార్యకర్తలు కార్యాలయాన్ని ముట్టడించినట్లు సమాచారం. అక్కడ నిలిపి ఉన్న కార్లపై కర్రలు, రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేసినట్లు బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కార్యాలయంలోని ఫర్నిచర్‌ను కూడా ధ్వంసం చేశారనే సమాచారం వెలువడింది. 'బండి సంజయ్‌కు వెంటనే క్షమాపణ చెప్పాలి' అంటూ బీజేపీ శ్రేణులు ఆగ్రహావేశాలతో నినాదాలు చేశారు.

ఘటన తీవ్రరూపం దాల్చడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఇరువర్గాలను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించే సమయంలో తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి మరింత విషమించకుండా పోలీసులు లాఠీచార్జ్ చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు కార్యకర్తలకు స్వల్ప గాయాలు అయినట్లు తెలుస్తోంది. అనంతరం గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయం పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, అదనపు పోలీస్ బలగాలను మోహరించారు. కరీంనగర్ పట్టణంలో హై అలర్ట్ ప్రకటించి, అల్లర్లకు పాల్పడిన వారిని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

ఇదిలా ఉండగా బండి సంజయ్ సిరిసిల్ల పర్యటన కూడా ఉద్రిక్తతలకు దారితీసింది. ఆయన పర్యటనను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నించగా.. పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సిరిసిల్లలో కూడా భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాల్సి వచ్చింది. బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు రోడ్లపైకి రావడంతో అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఈ మొత్తం వ్యవహారంపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నారు. ప్రజాప్రతినిధులపై భౌతిక దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీఆర్ఎస్ మండిపడుతుండగా.. కేంద్ర మంత్రిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడంతో కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు కౌశిక్ రెడ్డి మాత్రం తనపై హత్యాయత్నం జరిగిందని, బండి సంజయ్‌తో పాటు సీఎం కూడా ఈ దాడుల వెనుక ఉన్నారని సంచలన ఆరోపణలు చేశారు.

ప్రస్తుతం డ్రగ్స్ ఆరోపణల చుట్టూ తిరుగుతున్న ఈ రాజకీయ యుద్ధం తెలంగాణ రాజకీయాలను మరింత వేడెక్కిస్తోంది. మాటల దాడులు ఇప్పుడు భౌతిక ఘర్షణలకు దారితీయడం ఆందోళన కలిగిస్తోంది. రాజకీయ నాయకులు తమ భాషను నియంత్రించుకోకపోతే పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. కరీంనగర్‌లో కొనసాగుతున్న ఈ రాజకీయ రచ్చ ఇకపై ఎలాంటి మలుపులు తిరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యాలయంపై దాడి ఘటనలో పోలీసులు 13 మందిపై కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యే కార్యాలయం ఇన్‌చార్జి రాజు ఫిర్యాదు మేరకు ఈ దాడికి పాల్పడినట్లు భావిస్తున్న 13 మందిపై బీఎన్ఎస్ 189, 191(3), 329(4), 324(4), 292, 351(2) r/w 190 సహా పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టారు.

# రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా

**ముద్ర, మిర్యాలగూడ :**
ప్రస్తుతం హైదరాబాద్ కే పరిమితమైన హైడ్రాను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. తమ ప్రాంతాల్లో కబ్జాకు గురవుతోన్న ప్రభుత్వ స్థలాలు... చెరువులు.. కుంటలను కాపాడాలనే వినతులు తమకు వెలువెత్తుతున్నాయని చెప్పారు. హైదరాబాద్ మాదిరిగానే తమ తమ ప్రాంతాల్లో హైడ్రా కావాలని వేలాది లేఖలు అందాయని చెప్పారు. గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎన్‌ఎస్పీ గెస్ట్ హౌస్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కబ్జాలపై హైడ్రాకు వేలాదిగా ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఆయా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా తాము చర్యలు చేపడుతున్నామని వివరించారు. హైడ్రా నిర్వహిస్తోన్నప్రజావాణిని నాలుగు వారాలపాటు రద్దు చేశామని వివరించారు. ఇప్పుడున్న దరఖాస్తులను పరిష్కరించడం కోసమే ప్రజావాణిని రద్దు చేశామని తెలిపారు. హైడ్రాకు వ్యతిరేకంగా కొందరు కోర్టును ఆశ్రయిస్తున్నారన్న కమిషనర్.. కబ్జాల నుంచి సుమారుగా రూ. 85 వేల కోట్ల విలువైన భూములను కాపాడామని వెల్లడించారు. మరో ఏడాదిలో రూ.లక్ష కోట్లు విలువ చేసే భూములను తాము కాపాడుతామని స్పష్టం చేశారు. హైడ్రా పరిధిలోనే రూ.10 లక్షల కోట్ల విలువ చేసే భూములు కబ్జాకు గురైనట్లు తమకు సమాచారం ఉందని రంగనాథ్ పేర్కొన్నారు.




(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు అందాల్సిన స్పష్టత కరువై, కేవలం రాజకీయ రచ్చ మాత్రమే మిగులుతోంది.

**వ్యూహం మారకపోతే ఇబ్బందే!**
ఒకప్పుడు ఉద్యమ సమయంలో వాడిన భాషకు, ఇప్పుడు బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వాడాల్సిన భాషకు చాలా తేడా ఉంటుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచేలా చేయాలనుకుంటే, విధానపరమైన లోపాలను ఎండగట్టాలి. కానీ, కేటీఆర్ అనుసరిస్తున్న ఈ అసభ్యకర విమర్శల వ్యూహం పరోక్షంగా కాంగ్రెస్‌కే మేలు చేస్తోంది. ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని చర్చించాల్సిన ప్రజలు, ఇప్పుడు కేటీఆర్ భాష గురించి చర్చించుకుంటున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, బీఆర్ఎస్ ఒక బలమైన రాజకీయ శక్తిగా కంటే, కేవలం ఒక విమర్శక బృందంగానే మిగిలిపోయే ప్రమాదం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు. వారు హుందాతనం ఉన్న నాయకత్వాన్ని కోరుకుంటారు. రేవంత్ రెడ్డి లాంగ్వేజ్‌లోనే సమాధానమిస్తున్నామని కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు సమర్థించుకుంటారు. రైతుల రుణమాఫీ, బోనస్, నిరుద్యోగ సమస్యలపై బీఆర్ఎస్ చేస్తున్న పోరాటానికి ఈ అసభ్యకర భాష తోడైతే, పోరాటం నీరుగారిపోతుంది. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకత్వం తమ భాషా శైలిని మార్చుకుని, నిర్మాణాత్మక ప్రతిపక్షంగా నిలబడాలన్న సూచనలు ప్రజాస్వామ్య వాదుల నుంచి వస్తున్నాయి.

# కేటీఆర్‌తోనే కష్టం

**కేసీఆర్ తోనే చెప్పకుందాం..?**
కొన్ని సందర్భాల్లో కేటీఆర్‌ను పక్కనుంచి సీనియర్లు వారిస్తున్నా.. బూతులు ఆగడం లేదు. పార్టీలో సీనియర్లను కేటీఆర్ పట్టించుకోవడం లేదనే అభిప్రాయాలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కేసీఆర్ కు ఫిర్యాదు చేసేందుకు కొంతమంది సీనియర్లు ప్రయత్నాలు చేస్తున్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను కాంగ్రెస్ అమలు చేయలేదని, రైతులను మోసం చేసిందని నిలదీయడానికి బీఆర్ఎస్ ఈ సభను ఏర్పాటు చేసింది. రైతు రుణమాఫీ, రూ. 15,000 పెట్టుబడి సాయం, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వంటి అంశాలపై పక్కా ఆధారాలతో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే అవకాశం కేటీఆర్‌కు ఉంది. కానీ, ఆయన ప్రసంగం అంతా వ్యక్తిగత ధూషణలతో సాగిపోయింది. రేవంత్, రాహుల్‌పై వంటి తీవ్ర పదజాలంతో విరుచుకుపడటంతో అసలు సమస్య అయిన రైతుల కష్టాలు కాకుండా కేటీఆర్ భాష హైలెట్ అవుతోంది. నాలుగేళ్ల క్రితం వరంగల్ వచ్చిన రాహుల్ గాంధీ రైతులను గాలం వేశారని, కాంగ్రెస్ నాయకులు రైతు రక్తం తాగే దొంగలని కేటీఆర్ అభివర్ణించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీపై ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ హుందాగా లేవు. అరేయ్ హౌలా..అరేయ్ దివానా..అంటూ ఆయన ఫ్రస్ట్రేషన్ వెళ్లగక్కడంపై దృష్టి పెట్టారు అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్ హామీలపై శాస్త్రీయంగా పోరాటం చేయడంలో బీఆర్ఎస్ వెనుకబడిందనే వాదన వినిపిస్తోంది. ప్రజా క్షేత్రంలోకి వెళ్లినప్పుడు లోతైన అధ్యయనంతో సమస్యలను ప్రస్తావించాల్సింది పోయి, కేవలం తిట్లు, శాపనార్థాలకు పరిమితం కావడం పార్టీ కేడర్‌ను కూడా అయోమయానికి గురిచేస్తోంది. బీఆర్ఎస్ వరంగల్ సభతో ప్రభుత్వం ఆత్మరక్షణలో పడాల్సి ఉంది. కానీ కేటీఆర్ వాడిన భాష ఇప్పుడు కాంగ్రెస్ నాయకులకు ఆయుధంగా మారింది. ప్రజాస్వామ్యబద్ధంగా నిలదీయడం చేతకాక, కేటీఆర్ అసహనంతో మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎదురుదాడి ప్రారంభించింది. మొత్తానికి, కాంగ్రెస్ వైఫల్యాలను ఎస్టాబ్లిష్ చేయాల్సిన రైతు సంగ్రామ సభ.. కేటీఆర్ వ్యక్తిగత కోపతాపాలకు వేదికగా మారి, అసలు అంశాన్ని పక్కకు నెట్టేసింది. ఇప్పటికైనా భాష మార్చుకోకుండా, కేవలం తిట్లతోనే రాజకీయం చేయాలనుకుంటే అది బీఆర్ఎస్‌కే నష్టమని రాజకీయ వర్గాల చర్చ.



(మొదటి పేజీ తరువాయి)

# దళపతితో 'గవర్నర్' గేమ్

అయితే.. మైనార్టీ బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వలేమని గవర్నర్ స్పష్టం చేసినట్లు లోక్ భవన్ వర్గాలు తెలిపాయి. చెన్నైలో జరిగిన ఈ భేటీలో విజయ్ తనకు వీసీకే, పీఎంకే వంటి పార్టీల మద్దతు లభిస్తోందని వివరించినప్పటికీ.. గవర్నర్ మాత్రం స్పష్టమైన హామీ ఇవ్వలేదని తెలుస్తోంది. అసెంబ్లీలో మెజార్టీకి అవసరమైన 118 మంది సభ్యుల మద్దతు జాబితాను సమర్పించాలని విజయ్‌ను కోరినట్లు సమాచారం.

ప్రభుత్వ స్థిరత్వంపైనా గవర్నర్ సందేహాలు వ్యక్తం చేసినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. 'చిన్న పార్టీల మద్దతుపై ఆధారపడి ప్రభుత్వం ఎలా స్థిరంగా కొనసాగుతుంది? సభలో మెజార్టీని ఎలా నిరూపిస్తారు?" అంటూ గవర్నర్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. మద్దతిస్తున్న పార్టీల నుంచి అధికారిక లేఖలు సమర్పించాలని సూచించినట్లు సమాచారం.

ఇదిలా ఉండగా.. టీవీకే శాసనసభ్యులతో విజయ్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మద్దతు సమీకరణపై చర్చించినట్లు తెలుస్తోంది. మరోవైపు మంత్రి పదవుల పంపకాల విషయంలో మద్దతిస్తున్న పార్టీల మధ్య విభేదాలు నెలకొన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా స్పష్టత రాలేదు.

గవర్నర్ నుంచి నిర్ణయం మరింత ఆలస్యమైతే సుప్రీంకోర్టును ఆశ్రయించే ఆలోచనలో విజయ్ ఉన్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. రాజ్యాంగ పరంగా అతిపెద్ద పార్టీకి అవకాశం ఇవ్వాలని టీవీకే నేతలు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ మరింత పెరిగింది.

ఇక భద్రత విషయంలో కూడా విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి పదవిని అధికారికంగా స్వీకరించిన తర్వాతే ప్రోటోకాల్ భద్రత తీసుకుంటానని ఆయన స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తన సొంత భద్రతా సిబ్బందితోనే కొనసాగాలని నిర్ణయించుకున్నారని సమాచారం. ఆయన కోసం ఏర్పాటు చేసిన భారీ పోలీస్ కాన్వాయ్‌ను కూడా వెనక్కి పంపించినట్లు తెలిసింది.

గవర్నర్ వైఖరిపై సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమల్ హాసన్, ప్రకాశ్ రాజ్ వంటి ప్రముఖులు స్పందిస్తూ.. ప్రజల తీర్పును గౌరవించకుండా విజయ్ సీఎం కాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటులో జాప్యం చేయడం ఓటర్ల తీర్పును అవమానించడమేనని మండిపడ్డారు. గవర్నర్ వ్యవహారం రాజ్యాంగ విరుద్ధమని సినీ హీరో ప్రకాశ్ రాజ్, కమల్ హాసన్ వ్యాఖ్యానించారు.

# ఉగ్రవాదానికి భారత్ గట్టి హెచ్చరిక




**ముద్ర డెస్క్ :**
భారత సైనిక చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ 'ఆపరేషన్ సింధూ ర్' నేటితో ఏడాది పూర్తి చేసుకుంది. సరిగ్గా సంవత్సరం క్రితం, పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం జరిపిన మెరుపు దాడులను స్మరించుకుంటూ, ప్రధాని మోదీ గురువారం మన సాయుధ దళాల ధైర్యసాహసాలను కొనియాడారు. దేశ భద్రత విషయంలో భారత్ ఎన్నటికీ రాజీ పడదని, శత్రువుల కుతంత్రాలను తిప్పికొట్టడంలో మన సైన్యం సాటిలేని పరాక్రమాన్ని ప్రదర్శించిందని ఆయన ఉద్ఘాటించారు.

ప్రముఖ సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ప్రధాని మోదీ స్పందిస్తూ, పహల్గామ్‌లో అమాయక భారత పౌరుల పై దాడికి తెగబడిన ఉగ్రవాదులకు ఈ ఆపరేషన్ ఒక 'తగిన గుణపాఠం' అని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ కేవలం ఒక సైనిక చర్య మాత్రమే కాదని, అది భారత సైనికుల అచంచలమైన సంకల్పానికి, ఖచ్చితత్వానికి, అంకితభావానికి నిదర్శనమని ఆయ న ప్రశంసించారు. మన వీర జవాన్ల శౌర్యానికి యావత్ దేశం గర్వంతో వందనం చేస్తోందని ఆ భావోద్వేగ సందేశంలో రాసుకొచ్చారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ తన 'X' ప్రొఫైల్ చిత్రాన్ని (DP) కూడా మార్చారు. నూతన చిత్రంలో ఆపరేషన్ సింధూర్‌కు సంబంధించిన ప్ర స్తావనలు ప్రముఖంగా ఉన్నాయి. ఇది ఆ చారిత్రాత్మక ఘట్టం ప్రాముఖ్యతను, స్మరణ భావాన్ని ప్రతిబింబిస్తోంది. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించి, దానికి ఆజ్యం పోసే వ్యవస్థలను తుదముట్టించాలనే భారత సంకల్పం నేడు కూడా అంతే దృఢంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా దేశం అంతర్జాతీయ సమాజానికి ఒక బలమైన సందేశాన్ని పంపింది. ఉగ్రవాదాన్ని ఏ రూపంలోనూ సహించబోమని, జాతీయ భద్రత కోసం ఎంత టి కఠిన నిర్ణయాలకైనా వెనకాడబోమని ఈ మిషన్ నిరూపించింది. మన సాయుధ దళాల మధ్య ఉన్న సమ న్వయం, వృత్తి నైపుణ్యం, రక్షణ రం గంలో భారత్ సాధిస్తున్న స్వావలంబన దేశానికి అదనపు బలాన్ని చేకూర్చాయని ప్రధాని నొక్కి చెప్పారు.

# మా సహనాన్ని పరీక్షించొద్దు

**ముద్ర, కరీంనగర్ :**
అధికారం లేకపోయినా బీఆర్ఎస్ నేతలు మితిమీరిన అహంకారంతో వ్యవహరిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. దాడులు చేయడం, దౌర్జన్యాలకు దిగడం బీజేపీ సంస్కృతి కాదన్నారు. బీజేపీ కార్యకర్తలకూ సహనం ఉంటుందన్న ఆయన తమ సహనాన్ని పిరికితనంగా భావిస్తే ఊరుకోమని హెచ్చరించారు. గురువారం రాత్రి కరీంనగర్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే గంగుల క్యాంప్ కార్యాలఃయంపై దాడి ఘటన విషయం తనకు ఆలస్యంగా తెలిసిందన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ నేతలు చెబుతున్న నీతులు చూస్తుంటే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. గత పదేళ్లలో ఆ పార్టీ చేసిన అరాచకాలను రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలన రజకార్ల పాలనను తలపించిందన్న బండి సంజయ్.. నాటి దాడుల కల్చర్‌కు ఆ పార్టీయే ఆద్యుడని విమర్శించారు. గతంలో తాను చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రను అడ్డుకోవడానికి బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నో ఇబ్బందులు సృష్టించాయని చెప్పారు. పదుల సంఖ్యలో కార్లను ధ్వంసం చేశారని ఆయన మండిపడ్డారు. చివరికి మహిళా కార్యకర్తలను కూడా వదలకుండా దాడులు చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది అని దుయ్యబట్టారు. గతంలో చేసిన దాడులను మర్చిపోయి ఇప్పుడు సానుభూతి కోసం ప్రయత్నించడం హాస్యాస్పదమని బండి సంజయ్ అన్నారు. ఎవరెలా ప్రవర్తిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారనీ అహంకారాన్ని వీడకపోతే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు తప్పవని హితవు పలికారు.



# భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలి

### ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు


**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
ఎంతో మంది మధ్య పోటీపడి, నిబద్ధతతో కష్టపడి సాధించిన గ్రూప్-1 డిప్యూటీ కలెక్టర్ల ఉద్యోగాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు సూచించారు. వ్యక్తిగతంతో పాటు ప్రభుత్వానికీ మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. సమాజంలోని అత్యంత నిరుపేదలకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటూ అన్ని వర్గాల ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలవాలని ఉద్బోధించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన 44 మంది గ్రూప్-1 ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు గురువారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల సమస్యలకు వెంటనే స్పందించాల్సిన కీలక బాధ్యత రెవెన్యూ శాఖ అధికారులపై ఉంటుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఛాలెంజ్ గా స్వీకరించి ముందుకు సాగితే కలిగే సంతృప్తి అమూల్యమన్నారు. ఆదర్శవంతమైన సేవలతో భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని యువ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి పాల్గొన్నారు.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శుక్రవారం 08.05.2026
www.mudranews.in | @mudranews



**ఉద్యోగులకు అలెర్ట్ :**
డెస్క్‌పై నీటి బాటిల్ ఉంచండి మీ పని డెస్క్‌పై ఎప్పుడూ నిండుగా ఉన్న నీటి బాటిల్‌ను అందు బాటులో ఉంచుకోండి. బాటిల్ కళ్ళ ముందు ఉండటం వల్ల నీళ్లు తాగాలనే విషయం మీకు పదేపదే గుర్తుకు వస్తుంది.




10 నుంచి కొండగట్టులో

# హనుమాన్ జయంతి వేడుకలు

ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

ఆర్జిత సేవలు తాత్కాలికంగా రద్దు



**ముద్ర ప్రతినిధి, జగిత్యాల:** జిల్లాలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 10 నుండి 13 వరకు పెద్ద హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించనున్నారు. వేడుకలను పురస్కరించుకొని ఎండోమెంట్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మూడు రోజులపాటు ఆలయంలో అన్ని రకాల ఆర్జిత సేవలను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ఆలయ ఈ వో ఒక ప్రకటనలో తెలిపారు. మాల విరమణ, కేశ ఖండనం, ప్రత్యేక దర్శనాలు మాత్రమే కొనసాగుతాయని పేర్కొన్నారు.

# పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026 లో మంత్రి శ్రీధర్ బాబు



**ముద్ర, హైదరాబాద్ :** హైదరాబాద్‌ను వచ్చే పదేళ్లలో అంతర్జాతీయ పెట్టుబడులకు కేంద్రంగా నిలిచే గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ముంబైలో జరిగిన నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026లో ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, కొత్త విమానాశ్రయాలు, మూసీ ప్రక్షాళన వంటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు. గతేడాది రాష్ట్రంలో 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, ఈ ఏడాది మరో 100 జీసీసీలను ఏర్పాటు చేసి లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నాస్కాం ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు పెంపు

రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నాం

రుణ వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుంది

మహిళా స్వయం సహాయక బృందాలతో మంత్రి సీతక్క



**ముద్ర, తెలంగాణ బ్యూరో :** రాష్ట్రంలోని ప్రతి మహిళా స్వయం సహాయక బృందానికి వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతున్నట్లు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. మహిళా సంఘాలు తీసుకునే రూ.10 లక్షల వరకు బ్యాంకు రుణాలపై వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తోందని తెలిపారు. ఈ ఏడాది వడ్డీ చెల్లింపుల కోసం రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్‌లో మహిళా సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.మహిళల ఆర్థిక సాధికారతే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మహిళలకు రూ.26 వేల కోట్లకు పైగా బ్యాంకు రుణాలు అందిస్తున్నామని చెప్పారు. మహిళలు బ్యాంకులకు రుణాలు సకాలంలో చెల్లిస్తూ విశ్వాసాన్ని నిలబెడుతున్నారని ప్రశంసించారు. నిర్మల్ జిల్లా జీరో ఎన్‌పీఏ సాధించడం అభినందనీయమన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# కేటీఆర్‌పై క్రిమినల్ కేసులు నమోదు

రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు

కాంగ్రెస్ శ్రేణుల కౌంటర్ అటాక్!

**ముద్ర, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ రాజకీయాల్లో కేటీఆర్ మరోసారి హాట్‌టాపిక్ అయ్యారు. బుధవారం హన్మకొండ వేదికగా నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో ఆయన మాట్లాడుతూ రాహుల్, రేవంత్‌పై పరుష పదజాలంతో విరుచుకుపడ్డారు,. ఇప్పుడు ఆయనపై కౌంటర్ అటాక్‌గా కేసులు పెడుతున్నాయి కాంగ్రెస్ శ్రేణులు. హన్మకొండలో జరిగిన రైతు సదస్సులో పాల్గొన్న కేటీఆర్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై పదునైన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అత్యున్నత రాజ్యాంగ, రాజకీయ పదవుల్లో ఉన్న వ్యక్తుల పట్ల కేటీఆర్ వ్యవహరించిన తీరు, వాడిన పదజాలం అభ్యంతరకరంగా ఉన్నాయని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపించాయి. ఈ వ్యాఖ్యలు కేవలం రాజకీయ విమర్శగా మాత్రమే కాకుండా, వ్యక్తిగత దూషణగా, సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదులు పేర్కొన్నారు. బుధవారం హన్మకొండలో జరిగిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ కాంగ్రెస్ అగ్రనాయకులను టార్గెట్ చేసుకున్నారు. అసభ్యకరమైన పదాలతో నోటికి పని చెప్పారు. దీంతో కేటీఆర్ ప్రసంగంపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరితోపాటు డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు వరంగల్‌లోని సుబేదారి పోలీసుకు ఫిర్యాదు చేశారు. బాధిత నాయకుల ఫిర్యాదును స్వీకరించిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, సుబేదారి పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టారు. సీఐ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో కేటీఆర్‌పై బీఎన్‌ఎస్ 504, 505 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

# కుంటలో మునిగి ఇద్దరు మృతి

చేపలకు వెళ్లి బాలుడు, రక్షించబోయిన మరొకరు

పిల్లికొట్టాల్, వడియారంలో విషాదం







**ముద్ర ప్రతినిధి, మెదక్:** చేపలు పట్టేందుకు వెళ్లిన బాలుడు గల్లంతు కాగా కాపాడబోయిన మరో వ్యక్తి మరణించిన సంఘటన మెదక్ పట్టణ శివారులో గల కుమ్మరి కుంట వద్ద గురువారం చోటు చేసుకుంది. ఇంచార్జి ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...మెదక్ జిల్లా చేగుంట (మం) వడియారంకు చెందిన శ్రీకాంత్, శాంతమ్మకు ఇద్దరు కుమారున్నారు. పెద్ద కుమారుడు నవదీప్ 7వ తరగతి పూర్తవగా వేసవి సెలవులలో మెదక్ పట్టణం పిల్లికోట్టాల డబుల్ బెడ్ రూంలో గల అమ్మమ్మ ఇంటికి వారం క్రితం వచ్చాడు. నవదీప్ మేన మామ కుమారుడు వరుసకు బావ మరిది ప్రణయ్ తో కలిసి చేపలు పట్టడానికి కుమ్మరి కుంటకు వెళ్లారు. నవదీప్ (13) కుంటలో గల్లంతు కావడంతో అరిచారు. అదే సమయంలో పిల్లికొట్టాల్ కు చెందిన తూర్పు యాదగిరి (35), కిషోర్, కరుణాకర్ లు అటు వైపు బహిర్భూమికి వచ్చారు. అరుపులు విని గల్లంతైన బాలుడిని బయటకు తీసేందుకు నీటిలోకి దిగారు. జేసీబీ గుంతలు ఉండడంతో యాదగిరి

# డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్

సరఫరా చేసే వారి ఆస్తులు సీజ్

యూనివర్సిటీలు, విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై చర్యలు

కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా డీ అడిక్షన్ సెంటర్లు

ఈగల్ ఫోర్స్ పై సమీక్షలో డీజీపీ సీవీ ఆనంద్



**ముద్ర, తెలంగాణ బ్యూరో :** తరుచూ డ్రగ్స్ కేసులో పట్టుబడిన వారిపై పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామని డీజీపీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. డ్రగ్స్ సరఫరా చేస్తోన్న వారిని గుర్తించి వారి ఆస్తులనూ సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన డ్రగ్స్ వినియోగాన్ని కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని వెల్లడించారు. డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గురువారం తొలిసారిగా హైదరాబాద్ లోని తన కార్యాలయంలో ఆయన ఈగల్ ఫోర్స్‌పై సమీక్ష నిర్వహించారు. యూనివర్సిటీలతో పాటు విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే ఆ బాధ్యత యజమాన్యాలదేనని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాల్లో అధికారులు డ్రగ్స్ కేసుల దర్యాప్తు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమైందన్నారు. జిల్లాల్లో డ్రగ్స్ కేసుల విచారణపై అధికారులకు ఈగల్ ఫోర్స్ ద్వారా శిక్షణ ఇస్తామని వెల్లడించారు. పోలీస్ శాఖలోని 35 విభాగాలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆపరేషన్‌పై ఈ సమీక్షలో చర్చించినట్లు వివరించారు. ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆపరేషన్‌లు నిర్వహించడం ద్వారా నిందితులను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. డ్రగ్స్ విషయంలో సరఫరాతోపాటు డిమాండ్. ఈ రెండింటిపై దృష్టి సారించామని పేర్కొన్నారు. కాగా ఈగల్ విభాగంలో లో సిబ్బంది కొరత ఉందన్న ఆయన సివిల్ ఫోర్స్ అవసరం కూడా ఉందని చెప్పారు. జిల్లాలో కమిషనర్లు, ఎస్పీలు కూడా డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయిలో నిఘా లోపించిందని ఈ సమీక్షా ద్వారా బహిర్గతమైందని చెప్పారు. నార్కోటిక్ ఐదు పోలీస్ స్టేషన్‌లు మంచిగా పని చేసి, ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# అల్ఫోర్స్ లో సుందరకాండ ప్రవచన జ్ఞాన యజ్ఞం



**ముద్ర, కరీంనగర్ :** స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో సుందరకాండ ప్రవచన జ్ఞాన యజ్ఞాన్ని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బ్రహ్మశ్రీ డా.గర్రెపల్లి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహింపబడే ఈ కార్యక్రమాన్ని శ్రీరాముడికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 2 వేల శ్లోకాల సుందరకాండలో అత్యద్భుతంగా విషయాలు వివరించారన్నారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా సుందరకాండ ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషదాయకమన్నారు. మరో ఆత్మీయ అతిథి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సుందరకాండలోని విషయాల ద్వారా రామాయణం యొక్క ప్రాముఖ్యతను మనం తెలుసుకోగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ వొంటల సత్యనారాయణ రెడ్డి, పలువురు ఆలయాల కమిటీల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నగర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రవచనం అనంతరం పాల్గొన్న వారందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు

## అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ

జిల్లా ఎస్పీ నరసింహ

**ముద్ర సూర్యాపేట జిల్లా ప్రతినిధి:** తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్య వారధిగా ఉన్న జాతీయ రహదారి 65 పై కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామాపురం వద్ద ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ ను ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ పరిశీలించారు. వరి ధాన్యం, ప్రభుత్వ పంపిణీ బియ్యం, పశువుల రవాణా, మద్యం, ఇసుక, ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణా నిర్మూలించడంలో భాగంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ముఖ ద్వారమైన సూర్యాపేట జిల్లా రామాపురం వద్ద అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ చెక్ పోస్ట్ నందు పోలీసు సిబ్బంది రెవెన్యూ ఇతర శాఖల సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారని అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడంలో పటిష్ఠంగా పనిచేస్తున్నామని ఎస్పీ తెలిపారు. చెక్పోస్ట్ వద్ద ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. చెక్ పోస్ట్ నందు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సామాన్య ప్రజానీకానికి సామాన్య ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తనిఖీలు క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. రెండు రాష్ట్రాల మధ్య ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ఈ సరిహద్దు చెక్పోస్ట్ నందు పటిష్టమైన నిగా ఉంచామని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పండిన వరి ధాన్యాన్ని తెలంగాణకు వచ్చి అమ్మకుండా నిఘా ఉంచామని ఎవరైనా ఇలాంటి వాటికి పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నామని. ఎస్పీ వెంట డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, అనంతగిరి ఎస్సై నవీన్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు....

# జర్నలిస్టులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ




**ముద్ర,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి :** సోషల్ మీడియా లో కాంగ్రెస్ నేతలపై పెట్టిన పోస్టుల ఆధారంగా జర్నలిస్ట్ లపై పెట్టిన కేసు లను వెంటనే ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ డిమాండ్ చేశారు. గురువారం మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేంద్ర చారీ, కార్యదర్శి నరేందర్ గౌడ్ , మరో జర్నలిస్ట్ శ్యామిల్ సుందరచారీలపై పోలీసులు అక్రమంగా నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ప్రెస్ క్లబ్ ప్రతినిధులపై రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా పోలీసులు అక్రమంగా నమోదు చేశారని, కేవలం సోషల్ మీడియా పోస్టులను సాకుగా చూపి జర్నలిస్టుల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. రాజకీయ నాయకులు, జర్నలిస్టుల మధ్య ఉండాల్సిన ఆరోగ్యకరమైన సంబంధాలను ఇలాంటి కేసులు దెబ్బతీస్తాయని, జర్నలిస్టుల స్వేచ్ఛకు భంగం కలిగిస్తే సహించేది లేదన్నారు. ఈ కేసులను నాలుగు రోజుల్లోగా తొలగించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ అంశాన్ని రాష్ట్ర డీజీపీ, ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించి అక్రమ కేసులను రద్దు చేయాలని, లేకుంటే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు.

**అర్హులందరికీ అక్రిడేషన్లు**

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందించే ప్రక్రియ యుద్ధప్రాతిపదికన కొనసాగుతోందని విరహత్ అలీ పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ఇప్పటికే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందించామని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో జర్నలిస్టులపై దాడులు, వేధింపులు జరిగితే యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జర్నలిస్ట్ ల సమస్య ల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,కల్యారి రాములు,హైమద్ పాష జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు కాటం నాగరాజు గౌడ్,సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో భూ పరిపాలన వ్యవస్థ బలోపేతం

ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల సమీక్షలో మంత్రి పొంగులేటి




**ముద్ర, తెలంగాణ బ్యూరో :** రాష్ట్రంలో పేదలకు న్యాయం జరిగేలా భూ పరిపాలన వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. లక్షకు పైగా జనాభా ఉన్న మండలాల్లో అదనపు తహశీల్దార్ల నియామకానికి కలెక్టర్లు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రెవెన్యూ-అటవీ శాఖల మధ్య ఉన్న భూ వివాదాలకు సంయుక్త సర్వే ద్వారానే పరిష్కారం సాధ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4 లక్షల ఇళ్లను మంజూరు చేసి గృహ విప్లవానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను ఈ నెల 20లోగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇళ్ల అమలులో ఆదర్శంగా నిలవాలి**

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఇందిరమ్మ ఇళ్ల అమలులో జిల్లా ఆదర్శంగా నిలవాలని నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రయోజనాలు చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సమావేశంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్గొండ ఇన్ ఛార్జి మంత్రి ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి,

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శుక్రవారం 08.05.2026
www.mudranews.in | @mudranews



## ఉద్యోగులకు అలెర్ట్ : కెఫిన్ పానీయాలను తగ్గించండి

ఆఫీసులో అలసట కోసం పదేపదే టీ, కాఫీలు తాగడం మానుకోండి. కెఫిన్ ఎక్కువగా ఉండే పానీయాలు శరీరంలోని నీటిని మూత్రం రూపంలో బయటకు పంపి డీహైడ్రేషన్‌కు గురిచేస్తాయి.



# స్వీయదహనమా? పోరాట బలమా?



ఈ కాలంలో సమాజంలో ప్రమాదకరంగా మారిన భావజాలాల్లో "స్వీయదహనం" ఒకటి. అది త్యాగంగా కనిపించినా, వాస్తవానికి ప్రజలను మానసిక బలహీనత వైపు నెట్టే ఆలోచన. హక్కులు పోరాడి సాధించాల్సింది పోయి, ప్రాణత్యాగంతో మార్పు వస్తుందనే భ్రమ పెరుగుతోంది. కానీ చరిత్ర చెబుతున్నది ఒక్కటే.. మార్పు ఎప్పుడూ సమిష్టి పోరాటాల వల్లే వచ్చింది.

తెలంగాణ ఉద్యమ సమయంలో "స్వీయదహనం" అనే భావన విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. లక్షలాది మంది ప్రజలు ఉద్యమం చేసిన చరిత్ర పక్కన, కొందరి ఆత్మహత్యలను "ఉద్యమ త్యాగం"గా చూపించడం ప్రమాదకర దిశ. ఇది ప్రజల్లో "చావు కూడా ఒక ఆయుధం" అనే తప్పుడు భావనను నాటింది. కానీ నిజమైన ఆయుధం చైతన్యం, సంఘటిత పోరాటం.

మనిషి చరిత్ర మొత్తం ప్రతిఘటనల చరిత్రే. ప్రకృతితో, అన్యాయాలతో, దోపిడీతో పోరాడుతూ సమాజం



అభివృద్ధి చెందింది. రైతాంగ, కార్మిక, దళిత, స్త్రీ, విద్యార్థి ఉద్యమాలు అన్నీ ప్రజలు బతికి పోరాడినందుకే విజయవంతమయ్యాయి. 1969 తెలంగాణ ఉద్యమం కూడా భూస్వామ్య, వర్గ ఆధిపత్యాలకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా తిరుగుబాటే.

అయితే పాలకవర్గాలు ప్రజల కోపాన్ని సంఘటిత పోరాటంగా మారనీయకుండా, వ్యక్తిగత నిరాశగా మలుస్తున్నాయి. "మీరు చనిపోండి, మీ పేరుతో మేము అధికారం పొందుతాం" అనే రాజకీయ ధోరణి పరోక్షంగా పెరిగింది. దీని ఫలితంగా విద్యార్థులు, రైతులు, నిరుద్యోగులు, కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. కానీ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు.

ప్రభుత్వాలు మనుషులను గణాంకాలుగా చూస్తున్నాయి. రైతు చనిపోతే ఒక ప్రకటన, విద్యార్థి చనిపోతే ఒక వార్తగా మిగిలిపోతోంది. అసలు కారణాలైన నిరుద్యోగం, అప్పులు, సామాజిక అన్యాయం, వర్గ దోపిడీపై పాలకవర్గాలు బాధ్యత తీసుకోవడం లేదు.

ప్రజల్లో కోపం ఉన్నా, దానికి దిశ చూపే ప్రజా ప్రత్యామ్నాయ శక్తులు బలహీనంగా ఉన్నాయి. అందుకే సమిష్టి పోరాటంగా మారాల్సిన ఆవేదన, వ్యక్తిగత నిరాశగా మారుతోంది. ఇది వ్యక్తి బలహీనత మాత్రమే కాదు.. సమాజం పోరాట దారిని చూపలేకపోవడమే.

ప్రపంచ చరిత్ర చెబుతున్నది కూడా ఇదే. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో ప్రజా పోరాటాలు ప్రభుత్వాలను కుదిపేశాయి. ప్రజల గళమే అసలైన శక్తి. మన దేశంలో కూడా హిందూత్వ ఆధిపత్యం, కులతత్వం, వర్గ దోపిడీకి వ్యతిరేకంగా బలమైన ప్రజా ప్రత్యామ్నాయ శక్తులు నిర్మించాల్సిన అవసరం ఉంది.

ప్రజలకు చనిపోవడం కాదు, ఎదిరించడం నేర్పాలి. మౌనం కాదు, గళం కావాలి. స్వీయదహనం కాదు, ఆత్మగౌరవ పోరాటం కావాలి. ప్రజలు బతికి నిలబడితేనే మార్పు సాధ్యం.

**కాబట్టి "స్వీయదహనం" కాదు.. "పోరాట బలం" కావాలి.**

**"స్వీయ నాశనం" కాదు.. "ఆత్మగౌరవ తిరుగుబాటు" కావాలి.**


**చైతన్యమే ఆయుధం. సంఘటిత పోరాటమే మార్గం. అదే ప్రజల విముక్తి దారి.**



**- పాపని నాగరాజు**
**(సత్యశోధక మహాసభ)**

# నేను కాదు... మనం

**క్షేత్ర స్థాయి ఉద్యోగుల అనుభవాన్ని వినియోగించుకోవాలి**
**సింగపూర్ ఉత్తమ విధానాలను ఓ జిల్లాలో అమలు చేద్దాం**
**టూరిజం అభివృద్ధి చేసిన జిల్లాకు అత్యధిక ఆదాయం**
**7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు**



**ముద్ర, అమరావతి :** టీమ్‌వర్క్‌తోనే అభివృద్ధి సాధ్యమని, "నేను" అనే భావనకు బదులు "మనం" అనే ఆలోచన రావాలని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం అమరావతిలో జరిగిన 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇక నుంచి తాను కూడా "నేను" అనే పదం కాకుండా "మనం" అనే పదాన్నే ఉపయోగిస్తానని తెలిపారు. సింగపూర్‌లో అమలవుతున్న ఉత్తమ పాలనా విధానాలను అధ్యయనం చేసి, రాష్ట్రంలోని ఒక జిల్లాను మోడల్‌గా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. ఇందుకోసం 90 రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ స్థాయి ఉద్యోగుల అనుభవాన్ని సమర్థంగా వినియోగిస్తే అభివృద్ధి వేగంగా జరుగుతుందని చెప్పారు. జీఎస్డీపీ వృద్ధి, సర్వీస్ సెక్టార్ అభివృద్ధిపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అల్లూరి జిల్లాలో కాఫీ పంటకు విలువ జోడింపుతో అభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు. కొన్ని జిల్లాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ ఉన్నాయని, వాటికి సంబంధించిన పరిశ్రమలు వస్తే మరింత పురోగతి సాధ్యమవుతుందని తెలిపారు. టూరిజం అభివృద్ధి చేసిన జిల్లాలకు అధిక ఆదాయం వస్తుందని సీఎం చెప్పారు. సూర్యలంక, మంగినపూడి, విశాఖ, శ్రీకాకుళం, మైపాడు ప్రాంతాల్లో బీచ్ ఫ్రంట్‌ల అభివృద్ధితో స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. కొత్త జాతీయ రహదారులు, లాజిస్టిక్స్ హబ్‌లు, టౌన్‌షిప్‌లు అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.జిల్లా కలెక్టర్లు వినూత్న ఆలోచనలతో పనిచేయాలని, నియోజకవర్గాల మధ్య పోటీ వాతావరణం సృష్టించాలని సీఎం సూచించారు.

# డిండి ఎత్తిపోతల పనులు పూర్తి చేయండి

**ఏస్.ఎల్.బి.సి కాలువల సామర్థ్యాన్ని2400 నుంచి 4000 క్యూసెక్కులకు పెంచండి**
**ఎదుల్ల రిజర్వాయర్ నుంచి ఎత్తిపోతల స్కిం అప్రోచ్ ఛానల్ కు నీటి తరలింపు**
**ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**ముద్ర, తెలంగాణ బ్యూరో:** డిండి ఎత్తిపోతల పథకం ఆఫ్ టెక్ పాయింట్ కు సంబంధించిన లెవల్ ఫిక్సేషన్ తక్షణమే పూర్తి చేసి ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ.యం. ఆర్.పి ఎస్.ఎల్.బి.సి కాలువల సామర్థ్యాన్నిపెంచాలని ఆయన అధికారులకు సూచించారు. డిండి ఎత్తిపోతల పథకం పనుల పురోగతి పై గురువారం రాష్ట్ర సచివాలయంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇరిగేషన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ఎదుళ్ల రిజర్వాయర్ నుండి ఎత్తిపోతల స్కిం అప్రోచ్ ఛానల్ కు నీటిని ఏ స్థాయిలో తీసుకు రావాలనే అంశంపై తుది నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. పోతిరెడ్డిపల్లి గ్రామంలో దిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ బ్యారేజ్ పనులను ఈ నెల 15 నాటికి ఆర్థిక సంబంధిత అనుమతులు తీసుకుని వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఏఎంఆర్పీ ఎస్ఎల్బీసీ ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 2400 క్యూసెక్కుల నుంచి 4000 క్యూసెక్కులకు పెంచాల్సిన అవసరం ఉందన్న మంత్రి... సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులు చేపట్టాలని సూచించారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఈ సామర్థ్యాన్ని 6000 క్యూసెక్కులకు మరింత పెంచాల్సిన అవసరం ఉండొచ్చని ఆయన పేర్కొన్నారు. ఎస్ఎల్బీసీ హై లెవల్ కాలువకు సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనుల కోసం ప్రభుత్వం రూ.443 కోట్లు మంజూరు చేసిందన్నారు. అయితే లైనింగ్ పనుల కంటే ముందుగా కాలువ విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. దిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా 228 ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలను కవర్ చేస్తూ, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నీటి సమస్యలకు పరిష్కారం లభిస్తోందన్నారు. తద్వారా 3.61 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుందని చెప్పారు. ఈ పథకం కింద మొత్తం 25.31 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నాలుగు ఆన్‌లైన్ రిజర్వాయర్లు, ఐదు ఆఫ్‌లైన్ రిజర్వాయర్లు నిర్మిస్తామని వెల్లడించారు. ఈ పథకానికి సంబం ధించిన హెడ్ వర్క్స్‌ను నాలుగు ప్యాకేజీలుగా విభజిం చగా, అందులో పోతిరెడ్డిపల్లి గ్రామంలోని బ్యారేజ్ 16 కిలోమీటర్ల టన్నెల్ కూడా ఉన్నాయన్నారు. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సంబంధించిన పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 95 శాతం పనులు పూర్తి చేసిందని మంత్రి చెప్పారు. అధిక భాగం ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సాధించిన పురోగతేనని మంత్రి తెలిపారు. అయితే మూడు గ్రామాల పునరావాస సమస్యలు.. నల్గొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో 180.14 హెక్టార్ల అటవీ భూమికి సంబంధించిన సమస్యల కారణంగా స్పిల్‌వేలో ఒక భాగం ఇంకా పూర్తి కాలేదని ఆయన పేర్కొన్నారు. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు గేట్ల ఏర్పాటు కోసం వెంటనే టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పూర్తి చేసేందుకు సవరించిన అంచనాల తయారీ పురోగతిని కూడా ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. దీనిని హై పవర్ కమిటీ ముందు ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చే మంత్రివర్గం సమావేశంలో దీనిని ప్రవేశపెట్టేందుకు నివేదికలు రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,జాయింట్ సెక్రటరీ కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సి రమేష్ బాబు పాల్గొన్నారు.

# ఫార్మా సిటీ రైతుల కోసం టీఆర్ఎస్ పోరాటం




**ముద్ర, హైదరాబాద్ :** ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణకు వ్యతిరేకంగా రైతుల తరపున టీఆర్ఎస్ పోరాడుతుందని పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఫార్మా సిటీ కోసం సేకరించిన భూములను రైతులకు తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. రైతుల అంగీకారం లేకుండా భూములు తీసుకోవడం అన్యాయమని మండిపడ్డారు.

జీవో 31ను వెంటనే రద్దు చేయాలని, ఫ్యూచర్ సిటీ పేరుతో భూసేకరణను 30 వేల ఎకరాలకు విస్తరించడం రైతుల జీవితాలను దెబ్బతీస్తుందని కవిత ఆరోపించారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం రెండూ ఫార్మా సిటీ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. కోర్టు స్టేలు ఉన్నా భూసేకరణ కొనసాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.

ఫ్యూచర్ సిటీ పేరుతో డేటా సెంటర్లు, భారీ ప్రాజెక్టుల పేర్లతో ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని కవిత ఆరోపించారు. డేటా సెంటర్ల వల్ల కాలుష్యం, శబ్ద కాలుష్యం పెరిగి పర్యావరణానికి నష్టం జరుగుతుందని హెచ్చరించారు. రైతులకు ఎకరాకు రూ.8 లక్షల పరిహారం సరిపోదని, వారి జీవనాధారాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.

అలాగే, రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే వ్యవస్థను కూడా ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తోందని కవిత ఆరోపించారు. వచ్చే ఏడాది నుంచి పంట కొనుగోళ్లు నిలిపివేయాలనే యోచనలో ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. రైతుల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు.

# ధాన్యం రవాణాకు భారీగా వాహనాలు

**ముద్ర, తెలంగాణ బ్యూరో :** రాష్ట్రవ్యాప్తంగా వరి ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు రవాణా శాఖ నడుం బిగించింది. కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోతోన్న ధాన్యాన్ని మిల్లులు, స్టోరేజీలు పాయింట్లకు తరలించేందుకు భారీగా వాహనాలు సిద్ధం చేయాలని రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి జిల్లా రవాణా అధికారులను ఆదేశించారు. ధాన్యం రవాణాలో ఎలాంటి అడ్డంకులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ మేరకు గురువారం ఆమె సంబంధిత ఉత్తర్వులు జారీ చేశారు. రవాణాలో పాల్గొనే అన్ని వాహనాలకు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్, డ్రైవర్లకు లైసెన్స్ ఉండాలన్నారు.

# సంక్షిప్తంగా..

## తమిళనాడుతో గవర్నర్ పాలన తేచ్చే కుట్ర

**బీజేపీపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్**

**ముద్ర, తెలంగాణ బ్యూరో :** కేంద్రంలోని బీజేపీ సర్కార్.. తమిళనాడులో గవర్నర్ ద్వారా పాలించాలని చూస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 59 సంవత్సరాల ద్రావిడ పార్టీల పాలనకు ప్రజలు చెక్ పెట్టినా.. దానిని అడ్డుకోవడానికి గవర్నర్‌ను ఆయుధంగా వాడుకుంటోందని మండిపడ్డారు. కాంగ్రెస్ మద్దతు ప్రకటించిన తర్వాత కూడా టీవీకే పార్టీకి అవకాశం ఇవ్వకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న తాజాపరిణామాలపై గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 108 స్థానాలు గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిన టీవీకేను ప్రభుత్వం ఏర్పాటుకు ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఆహ్వానించకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేదిగా ఉందన్నారు. గవర్నర్ తీసుకుంటున్న నిర్ణయాలు.. ఢిల్లీలో బీజేపీ హైకమాండ్ నుంచి వస్తున్నాయనే అనుమానం కలుగుతుందన్నారు. కోట్ల మంది ఓట్లు వేసి విజయ్ పార్టీని గెలిపిస్తే.. వారి కలలను గవర్నర్ రాజ్‌భవన్‌లో బంధించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని అభివర్ణించారు. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ హోదా నామ మాత్రమే.. విచక్షణాధికారాన్ని బీజేపీ కోసం దుర్వినియోగం చేయడం రాజ్యాంగ ద్రోహం చేయడమేనని గవర్నర్ తీరును ఆయన ఎండగట్టారు.

## ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్,బీజేపీలపై మండిపాటు



**ముద్ర, హైదరాబాద్ :** జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు కమ్మక్కు రాజకీయాలు చేస్తూ ప్రాంతీయ పార్టీల అస్థిత్వాన్ని దెబ్బతీయాలని కుయుక్తులు పన్నుతున్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకావడం లేదని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధి చేయడం లేదన్నారు.ఛోటా భాయ్-బడే భాయ్ ఒకటయ్యారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 69 సార్లు ఢిల్లీ వెళ్లారని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షాలను పలుమార్లు కలిశారని పేర్కొన్నారు.ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ తెలంగాణ భవన్ గురువారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, రెండు జాతీయ పార్టీలు "డైవర్షన్ పాలిటిక్స్"చేస్తున్నాయని చెప్పారు.ఇందులో భాగంగానే కేంద్ర మంత్రి బండి సంజయ్, రేవంత్ రెడ్డిలు బీఆర్ఎస్ అగ్ర నాయకులను ఉద్దేశించి నోటికొచ్చినట్టుగా మాట్లాడుతున్నారని ఎంపీ రవిచంద్ర నిశితంగా విమర్శించారు.శాంతిభద్రతలను కాపాడాల్సిన గురుతర బాధ్యత కలిగిన సంజయ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుపై అనుచితమైన వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఉండి ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి పేగులు తీసి మెడలో వేసుకుంటా,కనుగుండ్లలో గోళీలు ఆడుకుంటా,తొండలు ఎక్కిస్తానంటూ తొండి మాటలు మాట్లాడుతుండడం శోచనీయమని ఎంపీ వద్దిరాజు అన్నారు. ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్,పాడి కౌశిక్ రెడ్డిల అధికారిక క్యాంప్ ఆఫీసులు,వాహనాలపై దాడికి దిగి విధ్వంసం చేయడం హేయమైన చర్య అని ఎంపీ రవిచంద్ర అన్నారు. అనుచితమైన మాటలకు స్వస్తి చెప్పి కేంద్రం నుండి రాష్ట్రాభివృద్ధికి మరిన్ని నిధులు తేవడం దృష్టి సారించాల్సిందిగా సంజయ్, రేవంత్ రెడ్డిలకు ఎంపీ వద్దిరాజు హితవు పలికారు.

## వి.యం. హోంలో ఇంటర్ తరగతులు ప్రారంభించాలి

**ముఖ్యమంత్రికి బాలల హక్కుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి**



**ముద్ర, హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మండలం కొత్తపేటలో ఉన్న విక్టోరియా మెమోరియల్ హోం(వి.యం. హోం)లో పదో తరగతి వరకు అనాథ పిల్లలకు విద్య అందుతున్నప్పటికీ, ఇంటర్మీడియట్ తరగతులు లేకపోవడంతో వారి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని బాలల హక్కుల సంక్షేమ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. పదో తరగతి అనంతరం హోం నుంచి బయటకు పంపడంతో అనేక మంది విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేసి బాల కార్మికులుగా మారుతున్నారని పేర్కొం ది. అందువల్ల వి.యం. హోంలో హాస్టల్ సౌకర్యంతో కూడిన ఇంటర్మీడియట్, డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాలల హక్కుల సంక్షేమ సంఘం కోరింది. అంతేకాకుండా వృత్తి విద్యా కోర్సులు కూడా ప్రారంభించి అనాథ పిల్లల భవిష్యత్‌కు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ తదితరులు ప్రకటన విడుదల చేశారు.


## సరస్వతి అంత్య పుష్కరాలకు కంచి స్వామి రాక

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్**



**మహదేవపూర్, ముద్ర:** నెల 21వ తేదీ ఉదయం 5:43 గంటలకు కంచి స్వామివారు త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించనున్నారని, అదేరోజు రాష్ట్ర గవర్నర్ కూడా పుణ్యస్నానం ఆచరించనున్నారని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ తెలిపారు. గతంలో ఆది పుష్కరాల్లో స్నానం చేయని భక్తులు అంత్య పుష్కరాలకు పెద్దఎత్తున తరలివస్తారని ఆమె పేర్కొన్నారు. గురువారం కాళేశ్వరం వద్ద జరుగుతున్న అంత్య పుష్కరాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సరస్వతి ఘాట్‌ను సందర్శించి, ఘాట్‌లో వేస్తున్న పార్కింగ్ టైల్స్ పనులు, సరస్వతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసే పగోడాలు, చలువ పందిళ్ల ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 18వ తేదీ నాటికి విగ్రహాల ప్రతిష్ఠాపన వాస్తు ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఈఓ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఈనెల 21 నుండి జూన్ 1 వరకు నిర్వహించే సరస్వతి అంత్య పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని, గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సలహాదారు గోవింద హరి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , డీఎఫ్‌వో నవీన్ రెడ్డి, ఈఓ మహేష్ మరియు పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగులకు అలర్ట్
**ఆరోగ్యకరమైన ద్రవాలు తీసుకోండి**



టీ, కాఫీలకు బదులుగా మజ్జిగ, కొబ్బరి నీళ్లు లేదా తాజా పండ్ల రసాలు తీసుకోవడానికి ప్రయత్నించండి. ఇవి శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లను అందించి ఉత్సాహంగా ఉంచుతాయి.

## మాజీ మంత్రి చందు మహారాజ్ వర్ధంతి



**ముద్ర, తాండూర్ ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని విలేమున్ చౌరస్తా వద్ద మాజీమంత్రి చందు మహారాజ్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాతుల నాగరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ, చందు మహారాజ్ కుమారుడు నరేష్ మహారాజ్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్, లక్ష్మారెడ్డి తదితరులు చందు మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ ఖాన్, పి బసవరాజ్, బాతుల వెంకటయ్య, ఎంఏ అలీమ్, లింగదాల రవికుమార్, హబీబ్ లాల, న్యాయవాది జిలాని, సత్యమూర్తి, భీమ్ శంకర్, సుదర్శన్ గౌడ్, భగవాన్ శివ కుమార్, పార్టీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐజీ కాలనీ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి



**కాప్రా ముద్ర ప్రతినిధి:** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చర్లపల్లి ఐజీ కాలనీ ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం వినతి పత్రం అందజేశారు. 2009లో జేఎన్ఎన్‌యుఆర్ఎం పథకం కింద సుమారు 1200 ఇళ్లు నిర్మించిన ఐజీ కాలనీలో అప్పట్లో ఏర్పాటు చేసిన డ్రైనేజ్ వ్యవస్థ ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు. సమస్య పరిష్కారం కోసం కాలనీ వాసులు పలుమార్లు జీహెచ్ఎంసీ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులను సంప్రదించినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరగా వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడికి సన్మానం



**ముద్ర, తాండూర్ ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ తాండూర్ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన బాతుల నాగరాజ్ ను ఐఎన్టియుసి తాండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాయవాది జిలాని, పట్టణ మాజీ అధ్యక్షులు సయ్యద్ హబీబ్ లాల గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మైనార్టీ చైర్మన్ అబ్దుల్ మతిన్,మోయిన్ బేగ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అక్బర్ అడ్వకేట్ కాలిక్ అలీ, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఖాజా, రియాజుద్దీన్, సయ్యద్ గౌస్ లాలా, సమీర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి**

**ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్:** నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను త్వరితగతిన విడుదల చేయాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. హౌసింగ్, రెవెన్యూ శాఖల మంత్రుల అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ బిల్లుల సమస్యలను పాయింట్‌వైజ్‌గా మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే, లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చెల్లింపులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆమనగల్ పట్టణంలో ఏసీపీ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సహా పలు ప్రభుత్వ భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. మండల కేంద్రాల్లో నూతన ఎమ్మార్వో కార్యాలయాల నిర్మాణానికి స్థలాలు, నిధులు కేటాయించాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి వాకిటి శ్రీహరి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## 13న ఉచిత కంటి చికిత్స శిబిరం

**ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్:** నాగర్‌కర్నూల్ జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 13న ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించనున్నట్లు విశ్రాంత ఆప్తాలమిక్ ఆఫీసర్ బి. శివారెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డులో ఉన్న శోభ ఆప్టికల్‌లో బుధవారం ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభిస్తారని తెలిపారు. శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ప్రత్యేక అంబులెన్స్ ద్వారా మహబూబ్‌నగర్ ఎనుగొండలోని లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించి ఉచితంగా క్యాటరాక్ట్ ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత రక్తపరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు లేదా రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9440454284, 8106333324లో సంప్రదించాలని కోరారు.

## బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**ముద్ర, శేరిలింగంపల్లి:** మే 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలిరావాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే సభకు హాజరుకావాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీ, బస్తీ, అపార్ట్మెంట్ నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాధాకృష్ణ యాదవ్, గోవర్ధన్ గౌడ్, వసంతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ‘జనగణన-2027’ అవగాహన ర్యాలీ

**ముద్ర, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి:**

గురువారం గద్వాల పట్టణంలో జనగణన 2027పై అవగాహన కార్యక్రమం అధికారుల నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల తహసీల్దార్ కార్యాలయం నుంచి గద్వాల పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం దేశాభివృద్ధిలో జనగణన యొక్క ప్రాముఖ్యతను, ప్రతి పౌరుడి వివరాలు నమోదు కావాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రజలు తమంతటతామే ఆన్‌లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకునే 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' విధానంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, రేషన్ షాపు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.




### నాగర్‌కర్నూల్‌లో నేడు ర్యాలీ..

**ముద్ర ప్రతినిధి, నాగర్‌కర్నూల్:**

జనగణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 8వ తేదీ శుక్రవారం ఉదయం 6:30 గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ క్రీడా మైదానం నుంచి మార్నింగ్ వాక్ మరియు అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 2027 జనగణన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి సిబ్బందికి నాలుగు విడతల్లో సమగ్ర శిక్షణ తరగతులు విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభమయ్యే తొలి విడత ఇంటింటి జనగణన కార్యక్రమంలో పాల్గొనే 1,567 మంది ఎన్యూమరేటర్లు, 274 మంది సూపర్వైజర్లకు పకడ్బందీగా శిక్షణ అందించినట్లు తెలిపారు. ప్రజలు ఈ నెల 10వ తేదీలోగా స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేసి జనగణన కార్యక్రమానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం జనగణనపై నిర్వహించే ర్యాలీలో అధికారులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

## జువెల్లరీ షాపుల భద్రతపై పోలీసుల అవగాహన సదస్సు

**ముద్ర కూకట్‌పల్లి :** జువెల్లరీ షాపుల్లో చోరీలు, దోపిడీలు, సైబర్ మోసాలను అరికట్టే లక్ష్యంతో కేపీహెచ్‌బీ పోలీసులు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం కేపీహెచ్‌బీ పరిధిలోని లలితా జువెలరీ షోరూమ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జువెలరీ షాపుల యజమానులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు పలు కీలక సూచనలు చేశారు. ప్రతి షాపులో నాణ్యమైన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా చూడాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు సమాచారం చేరేందుకు పానిక్ బటన్, అలారం వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఉద్యోగుల పూర్తి వివరాలు సేకరించి పోలీస్ వెరిఫికేషన్ చేయించాలని, ఫేక్ యూపీఐ పేమెంట్ స్క్రీన్‌షాట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నగదు ఖాతాలో జమ అయినట్లు నిర్ధారించుకున్న తర్వాతే నగలు ఇవ్వాలని సూచించారు. అనుమానాస్పద



వ్యక్తులపై నిఘా ఉంచడంతో పాటు నగదు, బంగారం తరలింపులో భద్రతా చర్యలు పాటించాలని పేర్కొన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఏదైనా అనుమానాస్పద ఘటన జరిగితే వెంటనే డయల్ 100 లేదా 112కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## పార్టీ బలోపేతానికి సంస్థాగత ఎన్నికలు కీలకం

**- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**మల్కాజిగిరి ముద్ర ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో సంస్థాగత ఎన్నికలు కీలక పాత్ర పోషిస్తాయని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మౌలాలి డివిజన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత ఎన్నికల విస్తృత స్థాయి సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ స్థాయి కమిటీలను సమర్థవంతంగా ఏర్పాటు చేసి పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయాలని సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి ప్రతి ఇంటికి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఓటర్ల హక్కులను కాపాడాలని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ మల్కాజ్‌గిరి అభివృద్ధి కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పనులు చేయిస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో పార్టీ మరింత బలపడేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా సాధారణ సభ్యత్వ రుసుము రూ.10గా, క్రియాశీలక సభ్యత్వ రుసుము రూ.50గా నిర్ణయించినట్లు ప్రక టించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ‘టీజీ ఫుడ్స్’లో అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క శ్రీకారం



**కాప్రా ముద్ర ప్రతినిధి:**

నాచారం ప్రాంతంలోని టీజీ ఫుడ్స్ సంస్థలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పర్యటించి అభివృద్ధి పను లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి టీజీ ఫుడ్స్ చైర్మన్ ఎఫ్.ఏ. ఫహీమ్, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కనీస వేతన మం డలి చైర్మన్ జనక్ ప్రసాద్, ప్రిన్సిపల్ సెక్ర టరీ అనిత రామచంద్రం మంత్రికి ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా టీజీ ఫుడ్స్ సంస్థలో క్యాంటీన్, నూతన గోదాంల నిర్మాణ పనులకు మంత్రి శంకు స్థాపన చేశారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అంగన్వాడీ భవనాల నిర్మాణం, ఉపాధ్యాయుల కొరత సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి సీతక్క తక్షణ చర్యలు తీసుకుంటా మని హామీ ఇస్తూ సంబంధిత ఫైళ్లపై వెంటనే సంతకాలు చేశారు.

## సైన్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను సందర్శించిన కేంద్రమంత్రి

**కాప్రా ముద్ర ప్రతినిధి:**

హబ్సిగూడలోని సీఎస్ఐఆర్–ఐఐసీటీ ప్రాంగణంలోని సైన్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను గురువారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ విజ్ఞానంపై పరిశోధనలపై హైదరాబాదులో అనేక సంస్థలు ఉన్నాయని భవిష్యత్తులో మరింతగా మెరుగుపరిచేందుకు కృషి చేస్తామన్నారు.

## బండి రమేష్‌కు శుభాకాంక్షల వెల్లువ

**- తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకంపై హర్షం**

**ముద్ర కూకట్‌పల్లి :** తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కమ్మ సేవా సంఘాల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. బండి రమేష్ నివాసంలో, కార్యాలయంలో ఆయనను కలిసిన నాయకులు బొకేలు అందించి, శాలువాలతో సత్కరించారు.



## పాత కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు

**ముద్ర, నాగర్ కర్నూల్:** నాగర్ కర్నూల్‌లో 2019లో నమోదైన వినాయక నిమజ్జనం సమయంలో పోలీస్ జీపుపై దాడి కేసులో నిందితుడికి మహబూబ్‌నగర్ ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. నిందితుడు చింతపల్లి సతీష్‌కు రూ.7 వేల జరిమానా కూడా విధిస్తూ జడ్జి కల్యాణ్ చక్రవర్తి తీర్పు వెలువరించారు.

బిజినేపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో 2019లో కేసు నమోదు కాగా, ఐపీసీ సెక్షన్లు 427, 353తో పాటు పీడీపీపీ చట్టం కింద విచారణ జరిగింది. కేసు దర్యాప్తు, కోర్టు విచారణలో కీలకంగా పని చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అభినందించారు.

## కేపీహెచ్‌బీలో వ్యక్తి అదృశ్యం



**ముద్ర, కూకట్‌పల్లి:** కేపీహెచ్‌బీ కాలనీలో నివాసముంటున్న కొలంపల్లి నారాయణ గౌడ్(46) అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. భార్య శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మంతంగుడి గ్రామానికి చెందిన నారాయణ గౌడ్, భార్యతో కలిసి గత నాలుగు నెలలుగా కేపీహెచ్‌బీ రోడ్ నం.2లోని క్లాసిక్ మెన్స్ పీజీ హాస్టల్‌లో పనిచేస్తూ అక్కడే నివసిస్తున్నారు. ఈ నెల 4న సాయంత్రం 4 గంటల సమయంలో ఎవరికీ చెప్పకుండా హాస్టల్ నుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొంతకాలంగా ఆయన మానసిక స్థితి సరిగా లేదని, ఇంతకుముందు కూడా ఒకసారి ఇలాగే వెళ్లి తిరిగి వచ్చారని బంధువులు పేర్కొన్నారు. బంధువుల ఇళ్లతో పాటు సమీప ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. నారాయణ గౌడ్ గురించి సమాచారం తెలిసిన వారు కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## పోగొట్టుకున్న బంగారం అప్పగింత

**ముద్ర, నారాయణపేట:** సుమారు మూడు తులాల బంగారు వస్తువును గుండుమల్ మండలం భక్తిమల్ల గ్రామానికి చెందిన గుజ్జ చెన్నమ్మ కోస్గి పట్టణంలోని లక్ష్మీ నరసింహ గార్డెన్ హాల్లో జరిగిన వేడుకలో పోగొట్టుకుంది. ఇదే పెళ్లి వేడుకకు హాజరైన పలువురు కానిస్టేబుల్ ఎల్లప్ప, చంద్రశేఖర్, తనుజ్ లకు బంగారు వస్తువు కనిపించింది.

దీంతో విచారణ చేసి బాధితురాలికి బంగారు వస్తువును అప్పగించి వారి నిజాయితీని చాటుకు న్నారు. లక్షల విలువ చేసే బంగారు వస్తువు తిరిగి దొరకడంతో బాధితు రాలు వారికి కృతజ్ఞతలు తెలిపింది.

**ఉద్యోగులకు అలెర్ట్:**



చిన్న విరామాలు తీసుకోండి గంటకోసారి సీటులో నుంచి లేచి కాసేపు నడవడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఇలా చేయడం వల్ల శరీరం పంపే 'దాహం' సంకేతాలను మెదడు సరిగ్గా గుర్తించగలుగుతుంది.

# దివ్యాంగులకు సేవ చేయడం మహా భాగ్యం

**- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**




**ముద్ర, కరీంనగర్:** దివ్యాంగులకు సేవ చేయడం మహా భాగ్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గురువారం సిరిసిల్లలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐవోసీఎల్) ఆర్థిక సహకారంతో 466 మంది దివ్యాంగులకు రూ.84 లక్షల విలువైన 813 ఉపకరణా లను కేంద్ర మంత్రి బండి సంజయ్ అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రితోపాటు కలెక్టర్ గరీమా అగర్వాల్, ఐవోసీఎల్ సీజీఎం వినీత్ కౌర్, జడ్పీ సీఈవో, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ డీఆర్డీవో పద్మయ్య, అలీం కో టీం ప్రతినిధి చందన్, దివ్యాంగుల యూనియన్ నాయకుడు రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో కరీంనగర్ లో, వేములవాడలో కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి పెద్ద ఎత్తున పరికరాలను పంపిణీ చేశామన్నారు. ఇవి మాత్రమే కాకుండా మహిళలు, పిల్లలు, వృద్దుల కోసం కేంద్రం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందనారు.పెద్ద ఎత్తున నిధు లు ఖర్చు చేస్తోంది. అంగన్ వాడీ కేంద్రాల్లో బాలామ్రుతం, గుడ్డు సహా పిల్లలకు అందించే పోషకాహారం కేంద్ర నిధులతో అందిస్తున్నామన్నారు. గర్భిణీలకు పౌష్టికాహారం, గడ్లు, పాలుసహా అన్నింటికీ కేంద్రమే నిధులిస్తూ గర్భిణీ మహిళలు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడకుండా ఆరోగ్యవంతంగా జీవనం కొనసాగేలా చేస్తోంది. వృద్దులకు, దివ్యాంగ ఆశ్రమా లకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులను విడుదల చేస్తూ వారి జీవనానికి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటోందన్నారు. తన పార్లమెంట్ పరిధిలో ఇప్పటి వరకు గర్భిణీ మహిళలు, పిల్లలు, వృద్దులు, దివ్యాంగుల సంక్షేమం కోసం దాదాపు 100 కోట్లను కేంద్రం ఖర్చు చేసిందన్నారు.. కేంద్రం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నానని తెలిపారు. దివ్యాంగుల ఇబ్బందులను అధిగ మించేలా చేసేందుకు మోదీ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోం దన్నారు. అందులో భాగంగా 466 మంది దివ్యాంగులకు పరికరాలు అందజేశామన్నారు.

## కరీంనగర్ సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

**- కార్పొరేటర్ అంజన్ కుమార్**



**ముద్ర, కరీంనగర్:** కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ నిధుల సాధనకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతోందని కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, 26వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ తెలిపారు. గురువారం జరిగిన అత్యవసర సర్వసభ్య సమావేశంలో యూసీఎఫ్ ని ధులతో చేపట్టనున్న ప్రాజెక్టుల ఎజెండాపై మాట్లాడుతూ.. పాత నగర ప్రాంతాల పునరాభివృద్ధి, మార్కెట్ల ఆధునీకరణ, పట్టణ చలనశీలత, లాస్ట్-మైల్ కనెక్టివిటీ, మోటారురహిత రవాణా, నీరు-పారిశుధ్య మౌలిక సదుపాయాలు, వాతా వరణ స్థితిస్థాపక పట్టణాభివృద్ధి వంటి కీలక రంగాలలో పరివర్తనాత్మక ప్రాజెక్టులకు ఈ నిధులు ఉపయోగపడతాయని తెలిపారు.

## కరీంనగర్‌లో గుండాయిజం రాజ్యమేలుతోందా..?

**- మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్**

**ముద్ర, కరీంనగర్ :** కరీంనగర్ నగరంలో బీఆర్ఎస్ కార్యాలయంపై జరిగిన దాడి ఘటనపై మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ పోలీస్ స్టేషన్‌లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్షలతో కార్యాలయాలపై దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం, కార్యకర్తల్లో భయాందోళనలు సృష్టించడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. "తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ఇలాంటి ఘటనలు జరగలేదన్నారు. ఎంత పెద్ద రాజకీయ విభేదాలు ఉన్నా పార్టీలు పరస్పరం విమర్శించుకునేవి తప్ప, కార్యాలయాలపై దాడులు చేయాలని మేమెప్పుడూ ప్రోత్సహించలేదని స్పష్టం చేశారు. ఇప్పుడు కరీంనగర్‌లో జరుగుతున్న ఘటనలు చూస్తుంటే గుండాయిజం, రౌడీయిజం పెరుగుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. పక్కా వీడియో సాక్షాలతో పోలీస్ స్టేషన్‌కు బయలుదేరిదాడికి పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎలాంటి బెదిరింపులకు భయపడరని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కరీంనగర్‌లో శాంతిభద్రతలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## వెలమ సమాజ అభివృద్ధికి కృషి చేస్తా



**ముద్ర, కోరుట్ల;** వెలమ సమాజ అభివృద్ధికి కృషి చేస్తానని ఆ కుల కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుకు మెట్‌పల్లి పట్టణంలో ఘన సన్మానం నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 22వ వార్డు కాం గ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఖమ్మం నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్, 13వ వార్డు కౌన్సిలర్ అజయ్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, బొంత రెడ్డి, ముద్రకోల శివకాశి, కోనేటి ప్రసాద్, ఖమ్మం నరేష్ పాల్గొన్నారు.

## డీఈఓకు సన్మానం

**ముద్ర ప్రతినిధి, నిర్మల్:** ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో నిలవడం గర్వించదగ్గ విషయమని డీసీసీ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గాజుల రవికుమార్ అన్నారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ లో జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్నను గురువారం శాలువాతో సత్కరించి అభినందించారు. పది ఫలితాల్లో జిల్లా విద్యార్థులు అద్భుతమైన ప్రగతిని కనబరిచారని, అభివృద్ధి చెందిన జిల్లాలతో పోటీపడి రాష్ట్రంలో టాప్ 3లో నిలవడం హర్షణీయమని అన్నారు. రానున్న రోజుల్లో ఇదే తరహాలో ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా కార్యదర్శి మహమ్మద్ జిశాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టొద్దు

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**ముద్ర, కరీంనగర్:** కరీంనగర్ ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టాలని చూస్తే ఊరుకోమని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన నగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ నాటకాలు ప్రజలు చూస్తున్నారన్నారు. చీకట్లో రహస్య ఒప్పం దాలు చేసుకొని ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల జరిగిన మేయర్, కోఆప్షన్ సభ్యుల ఎన్నిక విషయంలో బిజెపి బీఆర్ఎస్ పరస్పరం సహకరించుకున్నాయన్నారు. ఒకరినొకరు తిట్టుకుంటూ పరస్పరం దాడులు చేసుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనను బదనాం చేసేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడితే బుద్ధి చెప్తామని, సిగ్గు లేకుండా కేటీఆర్ నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం మారితే కేటీఆర్ తట్టుకోలేకపోతున్నారని ప్రజాపాలనను చూసి ఓర్వలేక పోతున్నారని తాము తలుచుకుంటే కేటీఆర్ ను బయట తిరగనివ్వమని అన్నారు. పథకం ప్రకారమే బీజేపీ బీఆర్ఎస్ కలిసి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బదనాం చేసే నాటకాలు ఆడుతున్నాయన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, కార్పొరేటర్లు మల్లెపల్లి బుచ్చిరెడ్డి, సరిల్ల ప్రసాద్,టేల భూమ య్య, గంటా శ్రీనివాస్, జగన్ రెడ్డి, పర్వతాల మల్లేశం,వారాల నర్సింగం, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజు ద్దీన్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొరివి అరు ణ్ కుమార్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఉప్పరి అజయ్,మాసూమ్ ,అష్రఫ్, బషీర్, కలీల్, జమీల్, షహన్షా,ఎండీ అనిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతు భూ సమస్య పరిష్కారం

**బోథ్, ముద్ర:** ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా ప్రత్యేక చొరవతో గిరిజన రైతు భూ సమస్య పరిష్కారం అయ్యింది. భీంపూర్ మండలం గొల్ల ఘాట్ గ్రామానికి చెందిన ఆదివాసీ రైతు మడవి గంగారాం గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న భూ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. సర్వే నంబర్ 74/1/3 లో గల 9.00 ఎకరాల సాగు భూమి గతంలో 'నిషేధిత జాబితా' (ఇనాం భూమి)లో ఉండటంతో పట్టా పొందదానికి వీలు లేకుండా పోయింది. రైతు గంగారాం సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి భూభారతి చట్టం ద్వారా సమస్యను పరిష్కరించాలని భీంపూర్ తహసీల్దార్ బానోత్ రమేష్‌ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు క్షేత్ర స్థాయి విచారణ పూర్తి చేసి నిబంధనల ప్రకారం ఆ భూమిని రైతు పేరిట నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకాన్ని అందజేశారు.

## కరీంనగర్ ఏఎంసీ చైర్మన్ గా ఆకుల నర్సయ్య

**- రాష్ట్రంలోనే మోడల్ గా తీర్చిదిద్దుతా**

**- ఆకుల నర్సయ్య**




**ముద్ర, కరీంనగర్:** కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి తెలంగాణ ప్రభుత్వం కొత్త పాలకవర్గాన్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ చైర్మన్ గాసీనియర్ కాంగ్రెస్ నాయకుడు అకుల నర్సయ్య, వైస్ చైర్మన్ గా సుదగోని లక్ష్మీనారాయణ గౌడ్ నియమితులయ్యారు. మార్కెట్ కమిటీ సభ్యులుగా పంజాల శ్రీనివాస్ గౌడ్, బోనాల శ్రీని వాస్, ఖాజా, రుద్ర రాము, మీసాల శంకర్, తపట్ల రాజు, జగ్గని కనకయ్య, రావణవేణి సంపత్, కసవేని భూమయ్య, మాలోతు మాలతి, శివనాధుని వెంకటేశ్వర్లు, పల్లా శివకుమార్‌ను నియమించారు. మార్కెట్ కమిటీ పాలవర్గ నియా మకానికి సహక రించిన సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి నిప్ లు విజయ రమణారావు ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మె ల్యేలు ఆరెపల్లి మోహన్ కోడూరు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ టి సంతోష్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్‌కు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ నర్సయ్య మాట్లాడుతూ మార్కెట్ నురాష్ట్రంలోనే మోడల్ గా తీర్చిదిద్దుతానని తెలిపారు. నిరంతరం రైతుల సేవకే ప్రాధాన్యం ఇస్తానన్నారు.

## ఈత వనం దగ్ధం

**ముద్ర, కోరుట్ల;** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబారీపేట గ్రామంలో ప్రమాదవశాత్తు తాటి చెట్లు ఈత చెట్లు నిప్పు అంటుకొని దగ్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం వారిని ఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనలో జరగడం బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు. ఘటనకు స్పందించిన విప్ బోర్ మోటర్, పైపు లైన్ మంజూరు చేశారు. విప్ వెంట మండలాధ్యక్షులు కాయితీ నాగరాజు, నాయకులు పులి హరిప్రసాద్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో మరొకరికి ప్రాణదానం




**ముద్ర ప్రతినిధి, నిర్మల్:** రక్తదానంతో మరొకరి ప్రాణాన్ని నిలబెట్టవచ్చని మున్సిపల్ వైస్ ఛైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేయాలని పిలుపు నిచ్చారు. రక్త దానం వల్ల జరిగే నష్టమేమి ఉండదని, మన శరీరంలో కావలసినంత రక్తాన్ని తయారుచేసుకునే శక్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రక్తదానంపై అవగాహన కల్పిస్తూ, రక్తదానం వల్ల ఎటువంటి హాని ఉండదని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కత్తి నరేందర్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వగార పూర్తి చేయాలి

**మహదేవపూర్, ముద్ర:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగం పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. కొన్ని చోట్ల లబ్ధిదారులు మంజూరు పత్రాలు అందుకుని ఇంటి నిర్మాణాలకు పునాది వేసిన వారికి అవగాహన కల్పించి వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బుధవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీవోలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్లైన్ లో సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, హౌసింగ్ ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

**- ఎంపీ నగేష్**



**బోథ్, ముద్ర:** ప్రమాదవశాత్తు సంభవించిన అగ్ని ప్రమాద కారణంగా పంట నష్టం జరిగిన రైతులకు అండగా ఉంటామని ఎంపీ నగేష్ హామీ ఇచ్చారు. చన్నారు. గురువారం ఆయన బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామ శివారులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయిన జొన్న, మొక్కజొన్న పంట క్షేత్రాలను సందర్శించి బాధిత రైతు కుటుంబాలతో మాట్లాడారు. పంట నష్టపోయిన రైతులు ఎంపీ దగ్గర తమ గోడును వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోరే రవీందర్, దక్షిణ మధ్య రైల్వే బోర్డు మాజీ మెంబర్ జివి. రమణ, బోథ్, బజార్హత్నూర్ సహకార సంఘం చైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని సభను విజయవంతం చేయాలి

**ముద్ర ప్రతినిధి, జగిత్యాల:** హైదరాబాదులో ఈనెల 10 న జరగనున్న ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు కోరారు. జగిత్యాల ప్రెస్ క్లబ్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లడారు. ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.అనూప్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా కార్యాలయ కార్యదర్శి జంబర్తి దివాకర్, ఎస్సెఆర్ జిల్లా కన్వీనర్ డా. పుప్పాల శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి పిండేరు భానుప్రియ , సీనియర్ నాయకులు రాగిలా సత్యనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## చురుగ్గా డిజిటల్ జనగణన..

**ముద్ర ప్రతినిధి, నిర్మల్:** జిల్లాలో డిజిటల్ జనగణన-2027 ప్రక్రియ చురుగ్గా సాగుతోందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వెల్లడించారు. గురువారం హైదరాబాద్ నుండి డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి జనగణన - 2027 విధివిధానాలు, సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ జిల్లా అధికారులతో కలిసి ఆయన మాట్లాడారు. అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక


ముద్ర

శుక్రవారం 08.05.2026

www.mudranews.in | @mudranews



**ఉద్యోగులకు అలెర్ట్ :**



మూత్రం రంగును గమనించండి మీ మూత్రం ముదురు పసుపు రంగులో వస్తుంటే మీ శరీరంలో నీటి శాతం తగ్గిందని అర్థం చేసుకోవాలి. అది లేత రంగులో ఉండేలా తగినన్ని నీళ్లు తాగుతూ ఉండాలి.

## నిరుపేదలకు నివాసగృహం లక్ష్యం



**ముద్ర, బీబీనగర్:** గ్రామాలలో ఎక్కడా పేదలు నివాస గృహాలు లేకుండా ఉండ కూడదనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పొట్టోల శ్యామ్ గౌడ్ అన్నారు. నిరుపేదలకు గూడు కల్పించడమే ధ్యేయంగా గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. బీబీనగర్ మండలం మక్త అనంతరం గ్రామానికి చెందిన కనకబోయిన నరసింహా ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పొట్టోల శ్యామ్ గౌడ్, స్థానిక సర్పంచి ధర్నాబోయిన కిలందర్ తదితరులు పాల్గొన్నారు. గృహ యజమాని దంపతులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. సొంత ఇల్లు తమ చిరకాల వాంఛఅని, తమ కల నెరవేర్చిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి నరసింహా దంపతులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్యార మనీషా వెంకటేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగయ్య, వార్డ్ సభ్యులు వర్మ బోత్కూరి కలమ్మ సత్తయ్య , ధర్నాబోయిన శ్రీధర్, ధర్నాబోయిన కిరణ్ బింగి ఐలయ్య, బండమీద వెంకటేష్ లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

**ముద్ర, బీబీనగర్:** వికలాంగుల సమస్యలను ప్రభుత్వంపరిష్కరించాలని ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని నెమర గోముల, జమీలాపేట్, జియాపల్లి, రాయరావుపేట్ గ్రామాలలో వికలాం గులు ఎదుర్కుంటున్న సమస్య లను సర్వే చేశారు. సదరన్ సర్టిఫికెట్, యుడిఐడి కార్డ్ ఉన్న గత ఐదేళ్ల నుంచి పింఛన్ కోసం ఎదురు చూస్తున్నారని ఉపాధి లేక బాధ పడుతున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు ప్రతి వికలాం గులకి మంజూరు చేయాలని ప్రభుత్వం ఇస్తామన్న 6 వేలు, కొత్త పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామిడి భగవంత రెడ్డి, తోక రాధా, పంపరి అనురాధ, తోక మల్లేశం, గడ్డం బాలరాజు, చిన్నాల బాలరాజు, సిహెచ్ గణేష్,ఎండి అన్వర్ పాల్గొన్నారు.

## షాపులను టెండర్ వేయాలి

**ముద్ర, యాదగిరిగుట్ట:** కొండపైన వర్తక సంఘంలో షాపులను టెండర్ వేసి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కొండపైన ఈవో కి వినతి పత్రం అందజేశారు.

## ఓపెన్ సెమిస్టర్ పరీక్ష ఫీజు గడువు 19

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ పరీక్షల ఫీజును ఈనెల 19 వరకు అవకాశం కలదని భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎగ్జామ్ ఫీజులకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే స్టడీ సెంటర్ జాక్తో బొజ్జ బాలయ్య 9000 590 545 నెంబర్ ను సంప్రదిం చాలన్నారు.

## ఆర్థికసాయం

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భువనగిరి మండలంలోని పెంచికల్ పహాడ్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గోపె నర్సమ్మ కుటుంబానికి శ్రీ చైతన్య యూత్ సభ్యులు 50 కేజీల బియ్యం అందజేశారు.

## వైభవంగా ఉత్సవ సేవలు



స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను భక్తిశ్రద్ధలతో విశేషంగా నిర్వహించారు. గురువారం స్వామివారికి తిరుప్పావడ సేవ వైభవంగా చేశారు. సుమారు 3 వేల మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం స్వామివారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ, భక్తుల గోవింద నామస్మరణలతో, మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను నిర్వహించారు. అనంతరం దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య స్వామివారు ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.

– ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి

# కో–ఆప్షన్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం

**భువనగిరి మున్సిపాలిటీ లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**




**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భువనగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం కో–ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. స్థానిక కౌన్సిల్ హాలులో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి అధ్యక్షతన జరిగిన ఈ ప్రత్యేక సమావేశానికి భువనగిరి నియోజ కవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమా ర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ కె. చంద్రప్రకాష్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికలో నలుగురు సభ్యులను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మొదటగా ప్రత్యేక పరిజ్ఞానం లేదా అనుభవం కలిగిన కేటగిరీకి సంబంధించి వచ్చిన మూడు దరఖాస్తులను పరిశీలించగా, నిబంధనల ప్రకారం ఒక మహిళా సభ్యురాలితో కలిపి ఇద్దరిని ఎన్నుకోవాల్సి ఉంది. దీనికి సంబంధించి పల్లెర్ల యాదగిరి, బడుగు విజయలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అల్పసంఖ్యాక వర్గాల కేటగిరీలో వచ్చిన 8 దరఖాస్తుల నుండి సుజాయత్ అలి కౌసర్, బట్టు వరలక్ష్మిలను ఎంపిక చేశారు. ఎమ్మెల్యే ఓటు హక్కుతో కలిపి మొత్తం 26 మంది సభ్యులు చేతులెత్తి ఈ ఎన్నికకు మద్దతు తెలిపారు. కొత్తగా ఎన్నికైన సభ్యులతో కమిషనర్ ప్రమాణ స్వీకారం చేయించగా, ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ వారికి డిక్లరేషన్ సర్టిఫికెట్లు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి**



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భూ భారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులు, సాదా బైనామా, ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ భూములు పరిష్కా రానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి మండల తహసీల్దార్ లను ఆదేశించారు.గు రువారం తన ఛాంబర్ లో మండల తహసీల్దార్ లతో భూ భారతి, రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కా రానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖా స్తులను క్లియర్ చేయాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం బస్తాలను లారీల ద్వారా సకాలంలో మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలనీ తెలిపారు.సాదా బైనమా దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ ,రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్నేహ సమ్మర్ హాలిడేస్ క్యాంపును విజయవంతంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**




**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** స్నేహ సమ్మర్ హాలిడేస్ క్యాంపును విజయ వంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.గు రువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "స్నేహ – సమ్మర్ హాలిడేస్ క్యాంప్" కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యరమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలికల భద్రత, పోషణ, సాధికారత, ఆరోగ్య పరిరక్షణ లక్ష్యాలతో చేపడుతున్న "స్నేహ" కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత. అధికా రులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలోని కిశోర బాలికలకు అవగాహన కల్పిస్తూ, వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ పెట్టి మంచి నడవకను పిల్లలకు అలవర్చాలని , తల్లిదండ్రులు క్రమశిక్షణతో ఉంటే పిల్లలు కూడా అదే క్రమశిక్షణతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, పోలీస్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ సమ్మర్ హాలిడేస్ క్యాంపుల ద్వారా కిశోర బాలికలకు ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, పోషకాహారం, బాల్య వివాహాల నివారణ, వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాలు మరియు నాయకత్వ లక్షణాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా, కళా నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన శిక్షణలు కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు,జిల్లా విద్య శాఖ అధికారి సత్యనారాయణ, యువజన క్రీడలు అధికారి ధనాంజనేయులు, జిల్లా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పల్లవి, కోశాధికారి అలివేలు అన్ని మండలాల ఏపీఎంలు, అంగన్వాడీ టీచర్లు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తాలు, తరుగు పేరుతో వడ్లను తీయడం విరమించుకోవాలి

**సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య**




**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** తేమ, తాలు, తరుగు పేరుతో క్వింటాలుకు రెండున్నర కిలోల నుండి నాలుగున్నర కిలోల వడ్లను రైతుల నుండి దండుకో వడాన్ని విరమించుకోవాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య డిమాండ్ చేశారు. ఐకేపీ సెంటర్లలో, మార్కెట్ కేంద్రాలలో రైతులకు ధాన్యం నిలువ కోసం షెడ్లు, టార్పాలు(కవర్లు), తాగడానికి నీళ్లు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి సూచించారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని ఐకేపీ కేంద్రాన్ని సీపీఎం నాయకత్వంతో కలిసి సందర్శించిన అనంతరం అక్కడున్న రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క గింజ కూడా వదలకుండా కొనుగోలు చేస్తామని రైతులెవ్వరు కూడా భయపడవద్దని బాధపడ వద్దని ధైర్యంగా ఉండమని ఊకదంపుడు ముచ్చట్లు చెప్తున్నారన్నారు. ఒక్కసారి వడ్లు తెచ్చి మార్కెట్లో కుప్ప పెడితే నెల రోజులకు పైగా సీరియల్ వచ్చేవరకు పడుతుందని ఆ నెల రోజులపాటు రైతులు ఆకాశం వైపు చూసి ఏడవాలో నవ్వాలో దిక్కుతోచని పరిస్థితిలో ఉంటూ ఎప్పుడు వానొస్తదో అనే భయంతో బతుకుతవలసి పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వెలిబుచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యద ర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్, మండల నాయకులు పాండాల మైసయ్య, జిట్ట అంజిరెడ్డి, శాఖ కార్యదర్శి కొడాలి కృష్ణ, నాయకులు పిట్టల వెంకటేష్, యండి.రఫీక్, గంగదారి భాను, రైతులు నరెందర్ రెడ్డి, పాల్గొన్నారు.

## ప్రణామ్ – సీనియర్ సిటిజన్ల కోసం రెడ్ క్రాస్ సేవా కార్యక్రమం



**ముద్ర, నల్గొండ:** ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎస్.సి., వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వికలాంగుల కాపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామచంద్రన్, డైరెక్టర్ శైలజ వర్చువల్ గా ప్రారంభించారు. నల్లగొండ లో కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ప్రారంభించారు. ప్రస్తుత కాలంలో వయో వయోవృద్ధులు ఒంటరి తనంతో బాధపడుతున్నారని, మానసికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అలాంటి వారికి కాలక్షేపం కొరకు డే కేర్ సెంటర్ నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. నల్లగొండలో నడిబొడ్డున అటువంటి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నందు ఇక్కడ వినోద కాలక్షేపము, ఆటలు, వైద్య సలహా సూచనలు ఇవ్వడం ఎంతో ఉపయోగకరమని నల్గొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ గోలి అమరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్గొండ రెడ్ క్రాస్ యూనిట్ ఆధ్వర్యంలో క్యారమ్, చెస్, లూడో వంటి వినోదాత్మక ఆటలు, అలాగే యోగా, తేలికపాటి వ్యాయామాలు, ఆరోగ్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ డే కేర్ సెంటర్ ప్రతి రోజు సీనియర్ సిటిజన్స్ కొరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నడుస్తుందని, డే కేర్ సెంటర్ నందు టీవీ, ఇండోర్ గేమ్స్, లైబ్రరీ, విశ్రాంతి తీసుకొనుటకు సౌకర్యాలు కల్పించామని, స్నాక్స్, పండ్లు అందిస్తున్నారని తెలిపారు. వయోవృద్ధులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని అందువల్ల "ప్రణామ్" కార్యక్రమం వృద్ధుల జీవితాల్లో ఆనందాన్ని నింపే ఒక గొప్ప సామాజిక సేవా కార్యక్రమంగా వెలుగొందుతుందని నల్గొండ జిల్లా సంక్షేమ అధికారిని కెవి కృష్ణవేణి తెలిపారు. విద్యాసంస్థల పాత్ర కళాశాలలు, పాఠశాలలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, యువజన సంఘాల ద్వారా వృద్ధాశ్రమాలను సందర్శించడం, వారికి ఆటలు నిర్వహించడం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో సేవాభావం మానవత్వం పెరుగుతుందన్నారు. ముగింపు "ప్రణామ్" కార్యక్రమం వృద్ధుల జీవితాల్లో ఆనందం నింపే ఒక గొప్ప మానవతా సేవా కార్యక్రమం. వృద్ధులు సమాజానికి అమూల్యమైన ఆస్తి. వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత. వారికి అవసరమైన ప్రేమ, ఆదరణ మరియు సంతోషకరమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా మాత్రమే ఒక మంచి సమాజాన్ని నిర్మించగలమన్నారు. అందువల్ల "ప్రణామ్" వంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరం అన్నారు.

## ప్రజాకళ పురస్కారం అందుకున్న వాకిటి రామ్ రెడ్డి



**ముద్ర, వలిగొండ:** మండల పరిధిలోని పులిగిల్ల గ్రామనికి చెందిన చేయూత ఫౌండేషన్ చెర్మన్, ఆత్మీయ భారతీ సాహిత్య సేవ సంస్థ అధ్యక్షులు వాకిటి రామ్ రెడ్డి తెలంగాణ ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనలో భాగంగా బుధవారం సాయంత్రం రవీంద్ర భారతి పాల్కురికి సోమన్న మూల లో కవయిత్రి రమాదేవి కులకర్ణి అధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజనాభ్యుదయ పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహ్మా రెడ్డి పాల్గొని వాకిటి రామ్ రెడ్డిని అభినందిస్తూ శాలువతో సన్మానిస్తూ, సర్టిఫికెట్, నగదు పురస్కారం అందచేశారు. ఈ సందర్భంగా సంచాలకులు నరసింహ్మా రెడ్డి మాట్లాడుతూ వాకిటి రామ్ రెడ్డి అద్భుతమైన పాటలు రచిస్తూ తన గాత్రంతో సభికులను మంత్ర ముగ్ధులను చేస్తారని, మునుముందు మరిన్ని రచనలు చేయలని కొనియాడారు. వాకిటి రామ్ రెడ్డి మాట్లాడుతూ సాహిత్యంతో ఏనుగు నరసింహ్మా రెడ్డి రచించిన తెలంగాణ రుబాయిలు మట్టిపాట స్ఫూర్తి నింపాయని వారి కవిత్వం నాకు నిత్యనూతనం అని వారి చేతుల మీదుగా ప్రజాకళ పురస్కారం అందుకోవటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్, సిబ్బంది, హేమలతరెడ్డి , శాంతారెడ్డి , వనజ , సారథి కళాకారులు పల్లె శంకర్, సంధ్య, 33 మంది కవులు, కళాకారులు, సాహితీప్రియులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతులు



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు రోడ్డెక్కారు. గురువారం భువన గిరి మండలం తుక్కాపూర్ గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు ఆధ్వర్యంలో తుక్కాపూర్ ఎక్స్ రోడ్, నల్లగొండ రోడ్డు పైన ధాన్యం బస్తాలతో రైతులు, మహాధర్నకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి మాని రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని నినాదాలు చేశారు. ఈ ప్రాంతం ఎమ్మెల్యే రైతులను పట్టించుకోకుండా రైస్ మిల్లర్లతో కుమ్ముక్కై రైతులను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. వడ్లు క్వింటాలుకు 3 కేజీలు కటింగ్ చేస్తూ తప్పుడు హామీలు ఇస్తు మోసం చేస్తున్నారని వాపోయారు. తక్షణమే రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాస్తారోకోతో రోడ్డుపై వాహనాలు భారీగా నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పోలీసులు అధికారులు రైతులకు నచ్చజెప్పి రాస్తారోకో వీరమింప చేశారు. మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి, పుట్ట వీరేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి రాసాల మల్లేష్ యాదవ్, నల్లమస సత్యనారాయణ గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ రాసాల లింగస్వామి యాదవ్, వార్డ్ మెంబర్స్, ఎల్లంకొండ రాజశేఖర్ రెడ్డి, వల్లపు సతీష్ యాదవ్ రత్నాపురం శ్రీకాంత్, ముంత కృష్ణవేణి, దోమటి దేవేందర్, జనగాం యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు. రాసాల శేఖర్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.


## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లిఖార్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రిన్స్ చౌరస్తా లో మేడే వారోత్సవాల ముగింపు సభ సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అధ్యక్షతన జరగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ కార్మికులను నయా బానిసలుగా మార్చే పద్ధతుల్లో బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. యాజమాన్యాలు, పెట్టుబడిదార్లకు యదేచ్ఛగా శ్రమ దోపిడీ చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. రోజుకు 8 గంటల నుండి 12 గంటలు పెంచడంతో పాటు సమ్మె చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కునే హక్కును కాలరాస్తుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్లు దాసరి పాండు, ఎండి పాషా, మాయ కృష్ణ,పైళ్ళ గణపతిరెడ్డి, గొరిగే సోములు, చిలువేరు రామాకుమారి, సుబ్బూరు సత్యనారాయణ, చెక్క రమేశ్, పొట్ట యాదమ్మ, నకిరేకంటి రాము జిల్లా నాయకులు పోతరాజు జహంగీర్, మంచాల మధు, బుర్రు అనిల్, పుష్ప,లలిత, సి హెచ్ శ్రీనివాస్, మెంటే ఎల్లయ్య, దేవయ్య, జంగయ్య, రామసాని వసంత, కళ్యాణి, సంగి రాజు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శుక్రవారం 08.05.2026
www.mudranews.in | @mudranews



### ఉద్యోగులకు అలెర్ట్:



తేమ ఎక్కువగా ఉండే ఆహారం మధ్యాహ్న భోజనం లో దోసకాయ, కర్భూజ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే కూరగాయలు, పండ్లను చేర్చుకోండి. ఇవి నేరుగా నీళ్లు తాగకపోయినా శరీరానికి తేమను అందిస్తాయి.

# అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులివ్వాలి

**- కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు**



**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట:** అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్ హైమావతి కి వినతి పత్రం సమర్పించారు. గురువారం జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు, టీయూడబ్ల్యూజె (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు కె. రంగాచార్య, కమిటీ సభ్యుడు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపల్లి అరుణ్ కుమార్, కమిటీ సభ్యుడు, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కూతురు రాజిరెడ్డి, కమిటీ సభ్యులు, సిద్దిపేట ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఐత శ్రీనివాస్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, యూనియన్ ప్రతినిధులు ముంజ గిరి, సతీష్, వంశీధర్, కమిటీ సభ్యులు మహిపాల్ రెడ్డి, పంగ రాజు గురువారం కలెక్టర్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ హైమావతికి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నంబర్ 252 లో పందుపరిచిన కొన్ని నిబంధనల వల్ల కొన్ని పెద్ద పత్రికలు, మీడియం పత్రికల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలస్ట్ లకు, చిన్న పత్రికల్లోని కొందరికి అక్రిడిటేషన్ కార్డులు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు. పెద్ద పట్టణాల్లో పనిచేస్తున్న వారికి ఒకే కార్డు వచ్చే పరిస్థితి ఉందని, దాని వల్ల సీనియర్ జర్నలిస్టులకు నష్టం కలుగుతున్నదని తెలిపారు.. అన్ని పత్రికలకు ప్రతి మండలానికి 150 కి పైగా సర్క్యులేషన్ ఉండాలనే నిబంధన వల్ల మండలాల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు జారీ అయ్యే అవకాశం లేకుండా పోతున్నదని తెలిపారు. ఫ్రీలాన్స్ జర్నలిస్టులుగా అప్లై చేసుకున్నవారు తమ పేరుతో రాసిఉన్న 60 ఆర్టికల్స్ అందజేయాలని.. పత్రికా యాజమాన్యం నుండి తమ పత్రికకు ఆర్టికల్స్ రాస్తున్నట్టుగా లేఖ తీసుకురావాలని కూడా సమాచార శాఖ అధికారులు అడుగుతున్నారన్నారు. దానివల్ల ఫ్రీలాన్స్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఏ సంస్థ కూడా లేఖలు ఇచ్చే పరిస్థితి లేదని తెలిపారు. పత్రికలకు కొన్ని మండలాల్లో ఎక్కువ.. కొన్ని మండలాల్లో తక్కువ సరక్యూలేషన్ ఉండే పరిస్థితి ఉంటుందని, దాని వల్ల మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు రాకుండా పోతుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేవిధంగా జీవోను సవరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.. రాష్ట్ర సమాచార కమిషనర్, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకొని జీవో ను సరళతరం చేసి జర్నలి స్టులకు న్యాయం జరిగేవిధంగా చూడాలని వినతిపత్రం లో పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల అభ్యర్ధనను రాష్ట్ర సమాచార కమిషర్ దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ తెలిపారు.

## రైతుల ధాన్యానికి తూకం మోసం..

**- రైస్ మిల్లర్లపై పోచారం ఫైర్!**



**ముద్ర, నిజామాబాద్:** ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా రైస్ మిల్లర్లు తూకంలో అక్రమాలకు పాల్పడుతూ రైతులను దోచుకుంటున్నారని వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాయ్‌పేటలో జరిగిన రైతు సదస్సు అనంతరం పలువురు రైతులు ఎమ్మెల్యేను కలిసి రైస్ మిల్లర్ల అక్రమాలను ఏకరువు పెట్టారు. ఒక రైస్ మిల్లులో 100 క్వింటాలు తూగిన ధాన్యం, అదే బస్తాలు వేరే మిల్లులో 90 నుంచి 95 క్వింటాళ్లు మాత్రమే వస్తున్నాయని, దీనిపై ప్రశ్నిస్తే మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యంగా "ఏం చేసుకుంటారో చేసుకోండి" అని బెదిరింపులకు దిగుతున్నారని రైతులు వాపోయారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి జిల్లా పౌర సరఫరాల అధికారితో ఫోన్‌లో మాట్లాడారు. రైస్ మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని, వెంటనే సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు అన్యాయం చేస్తే ఊరుకొనేది లేదన్నారు. తూకంలో మోసం చేస్తున్న మిల్లులపై అవసరమైతే లైసెన్స్ రద్దు చేయమని ఆదేశించారు. ఇకపై ప్రతి మిల్లులో తూకం పారదర్శకంగా జరిగేలా చూడాలని, రైతులకు న్యాయం జరగాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ధాన్యం సేకరణలో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోమని, అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు ముమ్మరం చేయాలని ఆయన సూచించారు.

## ఆత్మ కమిటీ చైర్మన్‌గా పూజల గోపికృష్ణ



**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట :** సిద్దిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్‌గా పట్టణానికి చెందిన యువనేత పూజల గోపికృష్ణ నియామకమయ్యా. ఈ మేరకు గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అందజేశారు. ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ తనకు ఈ బాధ్యత అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇంచార్జి మంత్రి గౌ వివేక్ వెంకటస్వామి, ఆరోగ్య, రవాణా శాఖల మంత్రులు దామోదర రాజ నర్సింహ, పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు ,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మ కమిటీ సభ్యులు 27 మంది సభ్యులను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు బొమ్మల యాదగిరి, రాష్ట్ర మైనార్టీ నాయకులు కలిమోద్దీన్, ఎర్ర మహేందర్, చెంది శ్రీనివాస్, అశోక్, అమర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణ సమగ్రాభివృద్ధే ధ్యేయం

**- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**ముద్ర ప్రతినిధి, మెదక్:** మెదక్ పట్టణ సమగ్రాభివృద్ధి ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో 37.01 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన పలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ పట్టణ అభివృద్ధికి చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మెదక్ పట్టణాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన పనులు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉన్నాయన్నారు. మెదక్ ప్రాంత ప్రజల అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. మెదక్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నిధులు మంజూరు చేస్తూ పనులు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాలు గ్రామాలు మున్సిపాలిటీలో అంచెలంచెలుగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. జర్నలిస్టుల కాలనీకి అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు లలిత విశ్వం, మామిళ్ల ఆంజనేయులు, హరిత, సంపత్, అనీస్ ఫాతిమా, లక్ష్మి, పోచయ్య, నవనీత, తొడుపునూరి శివ రామకృష్ణ, అఖిల భరత్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, సిద్దిరాములు, బాని, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో టెక్నాలజీ ఉపయోగించాలి



**ముద్ర ప్రతినిధి మెదక్:** వ్యవసాయంలో నూతన టెక్నాలజీని ఉపయోగించాలని అదనపు కలెక్టర్ నగేష్ రైతులకు సూచించారు. గురువారం కొల్చారం మండలం పోతనశెట్టిపల్లిలో జరిగిన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మన దేశం వ్యవసాయ ఆధారిత దేశమన్నారు. రైతులు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. నూతన వంగడాలు, పనిముట్లు, యంత్రాలను ఉపయోగించి పంటల ఉత్పత్తి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యంతో బక్రీద్ నిర్వహించాలి




**ముద్ర ప్రతినిధి, మెదక్:** జిల్లాలో బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో, మతసామరస్యాన్ని కాపాడేలా నిర్వహించాలని ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు సూచించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఖురేషి కులస్తులు, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్, హిందూ వాహిని, శ్రీరామ్ సేన, హిందూ యువవాహిని సభ్యులతో వేర్వేరుగా అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సరైన అధికారిక అనుమతులు, పత్రాలు ఉన్న పశువులను మాత్రమే సంహరించాలని ఖురేషి కులస్తులకు సూచించారు. ఆవులను ఎట్టి పరిస్థితుల్లోనూ సంహరించవద్దని తెలిపారు. పశువుల కొనుగోలు సమయంలో సంబంధిత పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తులపై దాడులకు పాల్పడడం నేరమని హెచ్చరించారు. అక్రమంగా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి రాత్రింబవళ్లు వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు వెల్లడించారు. పశువుల అక్రమ రవాణాపై సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ లు జార్జ్, సందీప్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, మత పెద్దలు పాల్గొన్నారు.

### ఇద్దరు జూదరుల అరెస్ట్..

పాపన్నపేట మండలం అన్నారం గ్రామ శివారులోని ప్రకృతి వనం వెనుక పేకాట ఆడుతున్న వారిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించినట్లు ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు తెలిపారు. దర్శనం రాజు, దర్శనం వినోద్‌కుమార్ లను అరెస్టైన చేసినట్లు చెప్పారు. వారి వద్ద నుంచి రూ.8,500 నగదు, రెండు సెల్‌ఫోన్లు, 52 పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. జిల్లాలో జూదం, ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి



**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట:** సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యూఈఈయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలవాల స్వామి సూచించారు. గురువారం స్థానిక కార్మిక భవనంలో యూఈఈయూ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కిరణ్ ఏడవ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నలవాల స్వామి మాట్లాడారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాట మధు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, ఇప్పకాయల శోభ, ఐద్వార్ జిల్లా సహాయ కార్యదర్శి జాలిగాపు శిరీష , యూనియన్ జిల్లా అధ్యక్షుడు అశోక్, యూనియన్ డివిజన్ అధ్యక్షుడు కర్ణాకర్, నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా వార్తలు..

# ధాన్యం కొనుగోళ్ల ను వేగవంతం చేయాలి

**- పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర**



**ముద్ర ప్రతినిధి, జగిత్యాల:** ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో గురువారం పర్యటించిన ఆయన జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి తనిఖీ చేశారు. జిల్లాలోని పూడూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్ రైతులతో నేరుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి కడుపునిండా సన్న బియ్యం

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**ముద్ర ప్రతినిధి, జగిత్యాల:** రాష్ట్రంలోని ప్రతి పేదవాడి ఇంటికి ఉచిత కరెంట్, కడుపు నిండా సన్న బియ్యం అందిస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం పోలాస గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమంలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, డిఏఓ భాస్కర్, సర్పంచ్ శంకర్, ఎస్ఈ సుదర్శన్, ఏఎంసీ ఛైర్మెన్ నారాయణరెడ్డి, డీఈ గంగా రం, ఏడిఏ తిరుపతి నాయక్, ఏడీ జవహర్ నాయక్, ప్రొఫెసర్ సుజాత, సైంటిస్ట్ రవి, రవీందర్ రెడ్డి, బాల ముకుందం పాల్గొన్నారు.

Printed and published by Executive Director Aliminati Indra Reddy, on behalf of M/s Networth Media Private Limited. Printed at Colour Dot Graphics, Ali cafe X Road, Amberpet, Hyderabad-500013.Published at H. No. 6-3-569/2, unit 4A Fourth Floor, Kamadhenu, Rockdale compound, Somajiguda, Hyderabad-500082. Editor: Y. Narender Reddy. RNI No: TELTEL/2013/50413. email: mudradaily@gmail.com